


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


ఉర్విల్ ఉప్పెన




సంపుటి : 14 | సంచిక : 131 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 11-05-2026 | పేజీలు :12 | వెల :03/-


# రెవెన్యూలో అవినీతి రాకాసి

నంద్యాల జిల్లాలో కొందరు అధికారులు అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటున్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన అధికారులు ప్రజల నుండి అవినీతి ముడుపులను మూటగట్టుకుంటూ యదేచ్ఛగా ఆస్తులను కూడా పెట్టుకుని కోట్లకు పడగలెత్తుతున్నారు. రాను రాను ప్రభుత్వ కార్యాలయం అంటే ప్రజలు చీదరించుకునే స్థాయికి దిగజారి పోతున్నారు. ఏ పనికి వెళ్లిన పైసలిస్తేనే ఫైలు కదులుతుందన్న ధోరణితో వ్యవహరిస్తున్నారు.



● కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన నీతివంతమైన పాలన అందిస్తామని చెబుతున్న పాలకుల వాగ్దానాలు మాటలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. మరోవైపు అవినీతి సామ్రాట్టుల భరతం పట్టేందుకు

అవినీతి నిరోధక శాఖకు చెందిన అధికారులు నంద్యాల జిల్లాలో అక్కడక్కడ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, కొందరు అవినీతి అధికారులలో మాత్రం ఏ మాత్రం మార్పు రావడం లేదు సరి కదా! మేమింతే! అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో రెవెన్యూ సెక్షన్లో పనిచేస్తున్న రీ సర్వే డిటి అవినీతి సామ్రాజ్యాన్ని ఏలుతున్నారని రైతుల నుండి ఆరోపణలు వినపిస్తున్నాయి. పైసలిస్తేనే పనులు చేస్తాం, లేకుంటే ఫైళ్లు బుట్ట దాఖలు చేస్తాం అనే రీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అబ్బా! ఆయన వద్దకు వెళితే తంటాలు తప్పవని రైతులు మాట్లాడుకుంటూ ఉన్నారంటే, విధి నిర్వహణలో ఆయన పనితీరు ఎలా ఉందన్న విషయం ఇట్లే అర్థం చేసుకోవచ్చు. రైతులు తమ పనుల కోసం ఆ అధికారి వద్దకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో రైతులు చాలా సంవత్సరాల నుండి ఒక సర్వే నెంబర్ లో తన పొలం ఉన్న, అదే సర్వే నెంబర్లు అదే పొలంలో వేరువేరు సర్వే నంబర్లు ఉన్నాయని రీ సర్వేలో తేలడంతో రైతులకు లేనిపోని కష్టాలు ఎదురయ్యాయి. ఈ సర్వేలో తేలిన పొలం రైతుల పాసుబుక్కులలో నమోదుచేసేందుకు నంద్యాల జిల్లా కేంద్రంలోని అధికారి వద్దకు వెళ్లి పలుమార్లు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ఆ అధికారి స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు సమర్పించిన దరఖాస్తులను తన టేబుల్ పైనే

2 లో......




# అ'పూర్వ' సమ్మేళనం

● జిల్లాలోని పలు పాఠశాల ల్లో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆయా పాఠ శాలల్లో జరిగింది. ● దూసి జడ్పీ హైస్కూల్లో 1994 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ర్వహించారు. ● సుమారు 32 ఏళ్ల తర్వాత ఒకేచోట చేరిన వారంతా నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందం పొందారు.

కరజాడ జడ్పీ హైస్కూల్లో 2007-08 విద్యా సంవత్సరంలో పదో తర గతి చదివిన విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకుం టూ ఆటపాటలతో సందడి చేశారు. ఆనాటి ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు ఎల్.వెంకటాచలం, దీన బంధు, ఎస్.లక్ష్మణరావు, జగ దీష్, సింహాచలం, మణి కంఠ, జీవన్, పాత్రో తదితరులు పాల్గొన్నారు.మాతృ దినోత్స వం రోజున ఈ ఆత్మీయ సమావేశం జరగడం ఆనందం గా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలకృష్ణ, పాల్గొన్నారు.తెంబూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2015-16 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది.

# హనుమాన్ జయంతికి పకడ్బందీ ఏర్పాట్లు

● హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వేములవాడ ఆలయానికి వచ్చే భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆలయ ఉద్యోగులకు ఈవో రమాదేవి ఆదేశించారు. ● భీమేశ్వర సదన్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆలయ ఉద్యోగులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ● ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈ నెల 12వ తేదిన పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఉండటంతో ఆలయానికి భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అన్నారు. ● ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్‌లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ● ఇబ్బందులను తెలుసుకుని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.






జనాభా లెక్కల్లో కీలకమైన గృహగణనకు రంగం సిద్ధమైంది. నేటి నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు గృహగణనకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. గృహగణన తర్వాత 2027, ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో కీలకమైన జనగణన ప్రక్రియ కొనసాగుతుంది.నేటినుంచి మొదలయ్యే హౌస్ లిస్టింగ్, హౌజ్ సెన్‌ఖ్సీసకు అధికార యంత్రాంగం సన్నాహాలు పూర్తిచేసింది. ఈ దఫా గతంలో ఎన్నడూ లేని విధంగా స్వీయగణనకు అవకాశం కల్పించి ఏప్రిల్ 26 నుంచి మే 10వరకు అవకాశం కల్పించారు.ఇళ్ల గణన నిమిత్తం ఇప్పటికే ఎంపిక చేసిన ఎన్యూమరేటర్లకు జిల్లాలో శిక్షణ సైతం ముగిసింది.సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో 17,728 కుటుంబాల నమోదు.జిల్లాలో 5,03,000 కుటుంబాల గణన.

# నిధులకు నిరీక్షణ



మండలంలో వివిధ రకాల సాగునీటి వనరులు ఏళ్ల తరబడి నిర్వహణ, అభివృద్ధి పనులకు నోచుకోకపోవడంతో ఆయకట్టుకు సరిగా నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. చెరువులు, వివిధ ఆనకట్టలకు పనుల కోసం ఎనిమిది కోట్ల రూపాయలు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం 'జలధార- జలహారతి' కార్యక్రమం కింద రూ.44 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. ఇవి కూడా గొలుసు కట్టుచెరువులకు సంబంధించి కాలువల్లో పూడికతీత, తుప్పల తొలగింపు పనులు చేయడానికి కేటాయించింది. మండలంలో 119 సాగునీటి చెరువులు, 13 ఆనకట్టలు వున్నాయి. గతంలో 2016-17లో టీడీపీ హయాంలో నీరు-చెట్టు కార్యక్రమం కింద చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు. మదుములకు గేట్లు ఏర్పాటు చేశారు.తరువాత వైసీపీ ఐదేళ్ల పాలనలో వీటి నిర్వహణ.. అంటే పూడికతీత, తుప్పలు తొలగింపు, మదుములు, గేట్లకు మరమ్మతు పనులు ఒక్క ఏడాది కూడా చేపట్టలేదు. దీంతో సాగునీటి వనరుల పరిస్థితి అధ్వానంగా తయారైంది.

# వేసవి దుక్కులకు అన్నదాత సిద్ధం

మండలంలోని రైతులు వేసవి దుక్కులకు సిద్ధమయ్యారు.

వీటితోపాటు పొలాలకు పశువుల పెంట, కంపోస్టు ఎరువులను వేస్తున్నారు. మరికొందరు రైతులు బోరుబావుల కింద పత్తి విత్తనాలు, ఉల్లి పంటలు సాగు చేస్తున్నారు.

చెరువులు, కుంటల్లోని సారవంతమైన మట్టిని పొలాల్లోకి తరలిస్తున్నారు. వేసవి దుక్కుల వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు తెలియజేస్తున్నారు.

వేసవిలో లోతుగా దుక్కులు దున్నడం వల్ల భూమి గుల్లగా మారి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు.

తేమలో జీవించే సూక్ష్మజీవులు, వానపాముల సంతతి వృద్ధి చెందుతాయని, ఇవి భూసార అభివృద్ధికి తోడ్పడతాయన్నారు.



ఖరీఫ్‌కు ముందే భూములను లోతుగా దుక్కులు చేయడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు.తొలకరి కంటే ముందే దుక్కులు చేపట్టాలి. దీనివల్ల నేల మొత్తబడి వర్షం. దుక్కులు లోతుగా, వాలుకు అడ్డంగా దున్నుకుంటే వర్షపునీరు భూమిలోకి ఇంకి తేమ నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. పేడ, కంపోస్టు ఎరువులు, చెరువు మట్టి వేయాలి.

# రెవెన్యూలో అవినీతి రాకాసి






**మొదటి పేజీ తరువాయి**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

గుట్టలు గుట్టలుగా పేర్చుకొని రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని కూడా విమర్శలు వినవస్తున్నాయి. నంద్యాల మండలంలో కానాల గ్రామానికి చెందిన ఒక రైతు 4:50 ఎకరం పొలం మృతి చెందిన వారి పెద్దల పేరట ఉన్నప్పటికీ మృతి చెందిన వ్యక్తి కుమారులు సుమారు రెండు కోట్ల 60 లక్షలకు అమ్మకం చేసాడని తెలుస్తోంది. ఈ పొలం విషయంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని రీ సర్వే డీటీ అధికారి వద్దకు ఏకంగా లక్షల రూపాయలను దోచుకొని ఆ యజమాని పేరట పాసుబుక్కు, ఆర్ ఓ ఆర్, అడంగల్ మూడో కంటికి తెలియకుండా ఆన్లైన్లో వారి పేరు మార్చడం జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలను జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తరుణంలో సంబంధించిన దరఖాస్తులకు, సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారికి కలెక్టర్ సిఫారసు చేసినప్పటికీ ఈ సమస్యల పట్ల కూడా అధికారి సరైన రీతిలో స్పందించడం లేదని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తుంది. నంద్యాల జిల్లా రెవెన్యూ కార్యాలయంలో రీ సర్వే డిటి అక్రమ సంపాదనకు హద్దు, అదుపు లేకుండా పోతూ ఉందని, గత వైఎస్ఆర్ ప్రభుత్వం పేదవారికి ఇచ్చిన ఇంటి స్థలాలు పంపిణీ చేసినప్పుడు నంద్యాల జిల్లా కేంద్రంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న రీ సర్వే డిటి తన పలుకుబడితో, చాకచక్యముగా 30 ఇంటి స్థలాల డాక్యుమెంట్లను బినామీల పేరిట సృష్టించి కైవశం చేసుకున్నారనే విషయం గుప్పు మంటూ ఉంది. దీనితోపాటు తమ బంధువుల పేరట కూడా ఇంటి స్థలాలు తీసుకున్నట్లుగా బోగట్ట! బినామీ పేట తీసుకున్న ఇంటి స్థలాలు కొందరు వ్యక్తుల వద్ద భారీగా ముడుపులు తీసుకొని ఆ వ్యక్తులకు ఇంటి స్థలాల పట్టాలను రీ సర్వే డీటీ మార్చి ఇచ్చారని గుసగుసలు వినిపిస్తున్నాయి. తన హోదాకు మించి మీ సర్వే డిటి అక్రమాస్తులను సంపాదించాడని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి అక్రమాలకు పాల్పడుతున్న ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని సామాన్య రైతులు కోరుకుంటున్నారు. చిన్నపాటి సమస్యకు లభించని పరిష్కారం. నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన ఒక రైతు తన సమస్య పరిష్కరించమని దరఖాస్తు రూపంలో జిల్లా కలెక్టర్ కు సమర్పించి నెల రోజులు దాటిపోయినప్పటికీ సమస్యను పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. సదరు రైతుకు సంబంధించిన దరఖాస్తు కలెక్టర్ నుండి ఆర్డీవోకు, ఆర్డిఓ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు చక్కర్లు కొడుతూనే ఉంది. కానాలకు సంబంధించిన రైతుకు 531 సర్వే నంబర్ లో 1.99 భూమి ఉంది. అధికారులు రీ సర్వే నిర్వహించినప్పుడు 531 సర్వే నంబర్ లో 1. 64 సెంట్లతో పాటు, 484 సర్వే నెంబర్ లో కూడా 0.35 సెంట్లు కలిపి మొత్తం 1. 99 సెంట్లు భూమి ఉందని అధికారులు రీ సర్వే నిర్వహించిన తర్వాత పత్రం ఇవ్వడం జరిగింది. 484 సర్వే నంబర్ లో రీ సర్వేలో అధికారులు చూపించిన 0.35 సెంట్లు భూమిని ఆన్లైన్లో నమోదు చేయమని రైతు అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ స్పందించడం లేదు, సమస్యను పరిష్కరించడం లేదు. చిన్నపాటి సమస్యను కూడా పరిష్కరించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్న తీరును సదరు రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రైతు సమస్యలను సత్వరమే పరిష్కరించమని పదేపదే చెబుతుంటే అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెట్టి చిన్న కారు రైతులను కార్యాలయము చుట్టూ తిప్పుకుంటూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ పొద్దు పుచ్చుకుంటున్నారు.

## వైయస్సార్ నగర్ లోని టైలర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి. సిపిఐ





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన వైఎస్సార్ నగర్ లోని టైలర్ కాలనీలో రోడ్లు, కాలువలు , వీధి దీపాలు, వంటి మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈరోజు టైలర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు సిపిఐ ఆధ్వర్యంలో పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ వైయస్సార్ నగర్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న మౌలిక వసతులకు నోచుకోలేదు నంద్యాల జిల్లా అయినా కూడా ఒక మారుమూల పల్లె వలె అక్కడి ప్రజలు నివసిస్తున్నారు అడవిని తలపించే విధంగా ముళ్ల పొదలతో సి సి రోడ్లు లేక డ్రైనేజీ కాలవలు లేక ఒక్కొక్క వీధిలో వీధి దీపాలు లేక సరైన మంచినీటి వసతి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చిన్నపాటి వర్షానికే రహదారులన్నీ జల మాయమై పాములతో, తేళ్లతో, అనేక విషపురుగులతో అక్కడి ప్రజలు సహజీవనం చేస్తూ ఉంటారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ , ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి అక్కడి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పి జాన్, కే వెంకట్ రెడ్డి, కే లక్ష్మీదేవి, రవి, నాయక్ , వెంకటేశ్వరరావు, కళ్యాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాస్థాయి టీమ్ ఓపెన్ అండ్ ఉమెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రారంభించిన జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి.**




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఈ నెల 27వ తేదీన బాపట్లలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టెక్కె నందుగల నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మెన్ & ఉమెన్ పోటీలు వేరువేరుగా నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వాహనలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి బోర్డుపై పావులు కదిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ సాయి రోహిత్ మరియు నారాయణ రెడ్డి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ లు పాల్గొన్నారు. డాక్టర్ జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింపచేస్తుందని తద్వారా చదువు లో కూడా రానిచడానికి అవకాశలు అధికమవుతాయి అని అన్నారు. నంద్యాల పట్టణం నుండి ఇంటర్నేషనల్ రేటింగ్ తెచ్చుకున్న మొదటి బాలిక శాలిని ని మెమొంటోతో సత్కరించారు. నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు బాపట్లలో జరుగుతున్న రాష్ట్ర పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కర్రస్పాండెంట్ కృష్ణ సాయి రోహిత్ మరియు నారాయణ రెడ్డి బ్యాంక్ మేనేజర్ టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత, 100 మంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు చెస్ కోచ్ లు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదానికి గురి అయిన దుకాణ యజమానికి అండగా ఉంటాం. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పద్మావతి నగర్లో ఇటీవల జరిగిన పరుపుల దుకాణం అగ్నిప్రమాద ఘటన బాధాకరమని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ప్రమాదంలో సుమారు రూ.20 నుంచి 30 లక్షల విలువైన పరుపులు, పత్తి మరియు ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమవడంతో బాధిత కుటుంబం తీవ్ర నష్టాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో నేడు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి గారు ప్రమాదానికి గురైన దుకాణాన్ని సందర్శించి బాధితుడు దూదేకుల దస్తగిరి తో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున గానీ, తెలుగుదేశం పార్టీ తరపున గానీ తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, సమీపంలోని ఓ ప్రైవేట్ కళాశాల మరియు ఓ హోటల్ వద్ద జరిగిన టపాకాయల సంబరాల కారణంగానే ఈ అగ్నిప్రమాదం సంభవించిందని ఆరోపించారు. ముందుగానే టపాకాయలు కాల్చవద్దని వేడుకున్నప్పటికీ పట్టించుకోలేదని, నిప్పురవ్వలు దుకాణంలో పడటంతో క్షణాల్లో మంటలు వ్యాపించాయని వాపోయారు. "వారి ఆనందం కోసం నా జీవితం బుగ్గిపాలైంది" అంటూ బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కేదారేశ్వరి దేవి అన్నదాన సత్రం గదుల ప్రారంభోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల పట్టణంలోని శ్రీ కేదారేశ్వరి దేవి సమేత శ్రీ ప్రమథనందీశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా నూతనంగా నిర్మించిన "శ్రీ కేదారేశ్వరి దేవి అన్నదాన సత్రం గదుల" ప్రారంభోత్సవ పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం నంద్యాలలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ గదుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 15వ తేదీ శుక్రవారం శ్రీ ప్రమథనందీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉదయం 8:30 గంటలకు ఘనంగా నిర్వహించబడుతుందని తెలిపారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలో దాతల సహకారం అభినందనీయమని ఆయన కొనియాడారు. శ్రీ ప్రమథనందీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చలం బాబు మాట్లాడుతూ ఈ గదుల నిర్మాణానికి సహకరించిన శ్రీ ప్రమథనందీశ్వర స్వామి భక్తులకు మరియు దాతలకు నా తరపున మరియు ఆలయ కమిటీ వారి తరపున ధన్యవాదాలు తెలిపారు. భక్తులందరూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

వేసవి దృష్ట్యా సమయ మార్పు -ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ నెల 11వ తేదీ (సోమవారం)న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని సూచించారు. జిల్లా



కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉర్దూ భాష మన సాంస్కృతిక గుర్తింపు





ఉర్దూ నేర్చుకోండి మరియు ఇతరులకు కూడా నేర్పించండి.

అల్-హాజ్ ఎన్ఎండి ఫరూక్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ అధ్యక్షతన స్థానిక టిడిపి కార్యాలయం లో ఈరోజు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అల్-హాజ్ ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఉర్దూ నేర్చుకునే అభ్యర్థులకు ఉర్దూ అకాడమీ ముద్రించిన "రండి ఉర్దూ నేర్చుకుందాం" పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అల్-హాజ్ ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాష మన సాంస్కృతిక వారసత్వం అని, అది సంస్కృతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఉర్దూ నేర్చుకున్న వారు ఇస్లామిక్ విషయాలను స్వయంగా చదివి తెలుసుకోగలడని చెప్పారు. వక్ఫ్ బోర్డు ప్రవేశపెట్టిన "తాలీమ్ హునర్" విద్యా కార్యక్రమం ద్వారా ముస్లిం విద్యార్థులు ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫరూక్ షిబ్లీ మాట్లాడుతూ ఈ వేసవిలో రాష్ట్ర స్థాయిలో వివిధ నగరాల్లో ఉర్దూ అకాడమీ తరఫున "రండి ఉర్దూ నేర్చుకుందాం" పేరుతో ఉచితంగా ఉర్దూ నేర్చుకునే అవకాశాలు కల్పించబడ్డాయని తెలిపారు. ఇందులో భాగంగా నంద్యాల నగరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఫంక్షన్ హాల్ దగ్గర, నబీ నగర్ మరియు కానాల, అయ్యాలురు, గాజులపల్లిలో "రండి ఉర్దూ నేర్చుకుందాం" తరగతులు ఏర్పాటు చేయబడ్డాయి అని తెలిపారు . ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ స్థాపన మరియు కర్నూలులో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థాపన గురించి ప్రస్తావించారు. అలాగే చంద్రబాబు నాయుడు గారి ఉర్దూ సేవలకు గాను ఆయనను "మొహ్సిన్-ఎ-ఉర్దూ"గా ఉర్దూ లోకం గుర్తు పెట్టుకుంటూందని తెలుపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఉర్దూ కార్యకర్త మరియు ఉర్దూ అకాడమీ లిటరరీ కమిటీ సభ్యుడు సి. అబ్దుల్ అజీజ్ సేవలను కొనియాడుతూ ఆయనను బాధ్యతాయుతమైన వ్యక్తిగా అభివర్ణించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, టీడీపీ సీనియర్ నాయకుడు మరియు ప్రముఖ డాక్టర్ బాబన్ , మజ్లిస్-ఎ-ఉలమా వ అయిమ్మా నంద్యాల జిల్లా అధ్యక్షుడు హాఫిజ్ అంజద్ బాషా సిద్దిఖీ, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు షమీమ్ బాను, జిల్లా నాయకుడు ముఖ్తార్ బాషా, సమగ్ర శిక్షా అరబిక్ మదర్సా సంఘం నాయకులు ప్రవీణ్ బాజీ, మైమూనా బాజీ, ఉర్దూ సీఆర్పీ నవాజ్ బాషా మరియు పెద్ద సంఖ్యలో ఉర్దూ నేర్చుకునే విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరు పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి ఆర్ఎస్పి డిమాండ్



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల టౌన్ లో ఇల్లు లేని నిరుపేదలు వందల మంది ఉన్నారు వాటిని గుర్తించి వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా భూమిలేని నిరుపేదలు భూమి ఇవ్వాలని ఆర్ఎస్పీ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎ సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఆర్ఎస్పీ కార్యాలయం నందు నంద్యాల టౌన్ లోని ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది ఉన్నారని, వారు ఇంటి బాడిగలు కట్టలేక ఉన్నారని, ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేరని వారితో ఓట్ల వరకే ఏపిచ్చుకుంటారు తప్ప ఎన్ని ప్రభుత్వాలు మారినా సెంటు స్థలం ఇచ్చిన పాపాన లేదు అని తెలిపారు. కావున తక్షణమే వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మన నంద్యాల జిల్లా ఏర్పాటైన తరువాత ఇంటి బాడిగల్లు విపరీతంగా పెరిగి ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఇంటి బాడిగలు కట్టలేక చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తక్షణమే ఇంటి స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో రెవిలైషనరీ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్పి పార్టీ ఇల్లు లేని నిరుపేదలకు అండగా ఉంటూ భూపోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా నంద్యాల జిల్లాలోని ఒంటరి మహిళలకు పింఛన్లు ఇవ్వాలని చాలామందికి వయసు పెరిగిన ఆధార్ కార్డులో వయసు తక్కువగా ఉండటం వల్ల పింఛన్లు రావడం లేదు కావున వారిని గుర్తించి తక్షణమే వాళ్లకు పింఛన్ ఇవ్వాలని తెలిపారు . అదేవిధంగా రెవెన్యూ అధికారులు భూములు ఉన్న రైతుల పేర్లు మార్పిడి చేసి వారికి లేకుండా వేరే వారి పేరు మీద ఎక్కించడం జరిగింది. ఎన్నిసార్లు కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ఆ పంచాయతీలు తెగడం లేదు. అధికారులు స్పందనలో ఇచ్చిన కింది స్థాయికి పోయాలకు అక్కడ నామకార్థంగా వాళ్ళని పిలిపించి ఫోటోలు తీసి మీ పని తెంచుతామని చెప్పడమే తప్ప వారికి ఎటువంటి న్యాయం జరగలేదు. ఇప్పటికైనా గాని కలెక్టర్ చొరవ తీసుకొని కింద స్థాయి అధికారులకు వెంటనే వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్ఎస్పి రెవలేషనరీ సోషలిస్ట్ పార్టీ నంద్యాల టౌన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కలం భాష టౌన్ కార్యదర్శిగా సిరిపుల్ల సహాయ కార్యదర్శిగా ప్రభాకర్, ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల కౌన్సిల్గా మున్నా భాష, సుబేతుల్లా, మున్నేర్, యాకోబు, షరీఫ్, నూరిల్ల టౌను కౌన్సిల్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నవారు షేక్ మున్ని మహిళా సమాఖ్య, అమినాబి, పావని, జమీల, వహీదా, సాహిని, ఆదిలక్ష్మి, భాష, కిట్టు పాల్గొనడం జరిగింది.

## బండి ఆత్మకూరు మండలంలోని వెంగళరెడ్డి పేట గ్రామంలో నిర్వహించే ప్రతిష్ట మహోత్సవానికి 10,000/-విరాళం



పల్లె వెలుగు బండి ఆత్మకూరు.

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండల పరిధిలోని వెంగళరెడ్డి పేట గ్రామం నందు గణపతి, రాములమ్మ, పోతురాజు వారి ప్రతిష్ట మహోత్సవం ఈనెల 11వ తేదీన అనగా సోమవారం రోజున జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ టీడీపీ నాయకులు తోట శివయ్య గారు మరియు గ్రామస్తులు కలిసి నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి, బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు ని సగౌరవంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ గణపతి, రాములమ్మ, పోతురాజు వారి ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానానికి తనను ఆహ్వానించిన గ్రామస్తులకు,కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మంత్రి వర్యులు ఎన్ ఎం డి. ఫరూక్ ఆదేశాల మేరకు 12వ తేదీ అనగా మంగళవారం నాడు నిర్వహించే ఒంగోలు జాతి రాష్ట్ర స్థాయి వృషభరాజుల పోటీలకు రెండు పండ్ల విభాగం నాల్గవ బహుమతికి తన వంతుగా 10,000/-రూపాయలు నగదు ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ టీడీపీ నాయకులు తోట శివయ్య, తాటికొండ మహేష్ బాబు, ఆరవీటి బాబు, తెలుగు వెంకటేశ్వర్లు, యడవల్లి రాము తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుసంఘం సభ్యత్వ క్యాంపియన్ నూతన గ్రామ కమిటీ

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంలో రైతులంతా సభ్యులుగా చేరండి.

జిల్లా అధ్యక్షులు ఏ. రాజశేఖర్





బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మే 10 ) :--

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం కనుమకింది కొట్టాల గ్రామం లో జె. మద్దిలేటి అధ్యక్షతన నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాఅధ్యక్షులు ఏ. రాజశేఖర్, ఉపాధ్యక్షులు వి.సుబ్బారాయుడు మండల కార్యదర్శి పి.రామమోహన్ లు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం నిరంతరం కృషి చేస్తుందని రైతులు పండించిన పంటలకు ప్రభుత్వాలుగిట్టుబాటు ధరలు కల్పించడం లేదని ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు, పెట్రోల్, డిజల్, రవాణాచార్జీలధరలు విపరీతంగా పెరిగిపోయి రైతులపై భారంపాడుతుందని విదేశి దిగుమతులను అనుమతి ఇచ్చి మన దేశ రైతంగాన్ని దివాళా తీస్తున్నారాని అన్నారు. అందువలన గ్రామ గ్రామ న రైతులందరు సంఘులుగా ఏర్పడి రైతుసమస్యలు పరిష్కరానికి కృషిచేయాలన్నారు. అనంతరం రైతు సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు జె. మద్దిలేటి కార్యదర్శి కే. సునీల్, ఉపాధ్యక్షలు జె. శివకుమార్,సహాయ కార్యదర్శివి. సుబ్బారాయుడు కమిటీ సభ్యులు జి.చే క్రవర్తి,మధుమోహన్, నాగమల్లేశ్వరుడు, మధుశేఖర్, రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

# ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయండి

- డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేశారు కానీ సిసి రోడ్డు వేయలేదు..
- రాబోయే వర్షాకాలంలో ఎస్సీ కాలనీ మురికి కూపం గా మారుతుందని కాలనీవాసులు





పల్లెవెలుగు బేతం చెర్ల ప్రతినిధి ( మే 10 )

బేతంచర్ల మండలం ఆర్.ఎస్ రంగాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డును ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఆదివారం విలేకరులకు తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ మా కాలనీలో నూతనంగా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేశారని, కానీ సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం అధికారులు మరిచారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పుడు వర్షానికే రోడ్డు నిండా మురికి నీరు చేరుకొని ఇళ్లలోకి వెళ్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ మురికి నీరు దుర్వాసన వస్తుందని, తద్వారా నానా రోగాలు పాలవుతామని వారు అంటున్నారు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు స్పందించి వర్షాకాలం రాకముందే, మా దళిత కాలనీకి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని ఎస్సీ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అల్మాస్ పేట సర్కిల్ ఘటన పై తీవ్రంగా ఖండించిన నంద్యాల ముస్లిం జేఏసీ

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



కడప జిల్లా అల్మాస్‌పేట సర్కిల్ వద్ద జరిగిన ఘటన చాలా బాధాకరం మరియు ఆందోళనకరం. ఈ సంఘటన కేవలం కడప జిల్లాకే పరిమితం కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజలను కలచివేసింది. రాష్ట్రంలో శాంతి సామరస్యాలను కాపాడాల్సిన సమయంలో ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటం దురదృష్టకరం. “టిప్పు సుల్తాన్ సర్కిల్” పేరుపై గతంలో స్వయాన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , అక్కడ ఒక భవ్యమైన టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని ఆవిష్కరించి, దానిని టిప్పు సుల్తాన్ సర్కిల్ గా ప్రకటిస్తామని హామీ ఇవ్వబడినప్పటికీ, అది ఇప్పటికీ అమలు కాకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్న ప్రజలపై లాఠీచార్జ్ జరగడం మరింత బాధాకరం. అమాయక ప్రజలు, యువకులు గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. ఆ సర్కిల్ ను ఇదివరకే టిప్పు సుల్తాన్ సర్కిల్ గా కడప మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో అప్రూవ్ చేయడమైనది. ఒక వర్గం వారు ఆ సెంటర్ను ఇంకొక పేరుతో పిలవాలని కోరుకోవడంలో మతసామరస్యాన్ని విచ్ఛిన్నం చేసి రాజకీయంగా లబ్ధి పొందడానికి మాత్రమే అన్నది అర్థమవుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికి తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు ఉంది. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన సమయంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడం పరిపాలనా వైఫల్యాన్ని సూచిస్తోంది. మైనారిటీలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ప్రజల్లో అనుమానాలు, ఆవేదనలు పెరగకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించాలి. ఘటన సమయంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, నిరపరాధులపై ఎలాంటి అక్రమ కేసులు నమోదు చేయకూడదు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజాలను బయటపెట్టాలని నంద్యాల ముస్లిం జి ఏ సి తరఫున డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రజలు శాంతి సామరస్యాలను కాపాడాలని, ఎలాంటి వదంతులను నమ్మకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం జేఏసి కన్వీనర్ మౌలానా అబ్దుల్లా, గౌరవ అధ్యక్షు లు ఎస్ ఎండి అబులైస్, జమాత్ ఇస్లామీ అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఎస్ డి పి ఐ అధ్యక్షులు ఏజాజ్ హుస్సేన్, సిపిఐ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్, జేఏసీ కోకన్వీనర్ మస్తాన్, ట్రెజరర్ ఆడిటర్ బాష, వెల్ఫేర్ పార్టీ అధ్యక్షులు అన్సర్ బాష , జెఏసి యూత్ అయ్యుబ్, రసూల్, కరీముల్లా, మౌలానా ఫరూక్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి







చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు..

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# కడపలో జరిగిన సంఘటన దురదృష్టకరం







మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష.


పల్లె వెలుగు కడప.

కడప నగరంలో నిన్న జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అందరూ సంయమనం పాటించాలని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. సీకే దిన్నె, రిమ్స్, చిన్న చౌక్, వన్ టౌన్ పోలీసు స్టేషన్లో ఉన్న యువతను, వారి కుటుంబాలను అంజాద్ బాషా పరామర్శించారు. పోలీసులు సంఘటనకు సంబంధం లేని వారిని కూడా అదుపులోకి తీసుకున్నారని, మరో సారి విచారించి సంబంధం లేని వారిని విడుదల చేయాలని ఆయన కోరారు. అందరూ అన్నదమ్ముల్లా కలిసే జీవించే సంప్రదాయం కడపలో ఉందని, ఎప్పటికీ కడపలో సామరస్యపు జెండానే ఎగురుతుందని అంజాద్ బాషా అన్నారు. ఉన్నత అధికారులతో మరియు మత పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి చేస్తామని అన్నారు.

# మాడే ఎండల్లో దినదిన గండంగా రైతులు

పల్లె వెలుగు

వరి కోతలు కోసి ఇరవై ఏడురోజులు దాటింది. ఇరవై రోజుల వరకు కొనుగోలు చేసే నాథుడే లేడు. ప్రతిరోజు ఎండల్లో వడ్లను ఎండబెట్టడం కొరకు నేర్పుతూ కుప్పలు పోస్తూ మండేఎండల్లో శ్రమిస్తూ రైతులు వడదెబ్బకు తల్లడిల్లి పోతున్నారు. కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వరి కొనుగోలు చేయమని మొండికేసింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో ఏమి పట్టనట్లు ఉదాసీనంగా ఉంది. లక్షలాదిమంది తెలంగాణ, దేశంలోని రైతాంగం దిక్కుతోచక ఎండల్లో వరి కుప్పల మధ్యనే ఇంటిల్లిపాది, కూలీల జీవితం గడిచిపోతోంది. వరి కుప్పలు కాంటాలు వేసి లారీలలో మిల్లులకు చేర్చే విలువైన కాలంలో ఇరవై రోజులు వృథాగా గడిచిపోయింది. తెలంగాణలో ప్రతి 40 కిలోల బస్తాకు మిల్లర్లు వడ్లు కేజీల చొప్పున దర్జాగా దోచుకుంటున్నారు.రూ.వేల కోట్ల భారీ దోపిడీ తేలుతుంది.కొనుగోలు కేంద్రం వద్ద వరి ధాన్యం కాంటా కోసం క్వింటాలకు అరవై రూపాయలు ప్రతి రైతు అధికారికంగా హమాలీ చెల్లిస్తున్నారు. క్వింటాలుకు 8 కిలోల మిల్లర్ల దోపిడీ 190 రూపాయలు. క్వింటాలకు మిల్లు వద్ద హమాలీ దోపిడీ రెండు రూపాయలు.ఈ లెక్కన ప్రతి క్వింటాలుకు రైతు 252 రూపాయలు, వంద క్వింటాళ్లకు ప్రతి రైతు 26,200 నష్టపోతున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాలలో



ఆదివారం కురిసిన అకాల వర్షాలు రైతులకు ఎనలేని నష్టాన్ని మిగిల్చాయి. కల్లాళ్లు, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట తడిసిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. మామిడి, నిమ్మ, బత్తాయి తోటల్లో కాయలు నేలరాలి భారీ నష్టం వాటిల్లింది. సూర్యాపేటలో ధాన్యం నీటి పాలయ్యింది. ఖమ్మం, కొత్తగూడెం అనేక జిల్లాల్లో వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి.

# కర్నూలు ఈద్గా స్థలం వివాదంపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు



మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఘనంగా సన్మానించిన జమాతే అహలే సున్నత్ సభ్యులు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

కర్నూలు పట్టణంలోని వివాదాస్పద ఈద్గా స్థలానికి సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కేసులో చొరవ తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఆదివారం నంద్యాలలోని వారి క్యాంపు కార్యాలయంలో జమాతే అహలే సున్నత్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా కర్నూలలోని సుమారు 3 ఎకరాల వక్ఫ్ భూమిపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల జోక్యం పెరిగిందని, ఇది వక్ఫ్ బోర్డుకు చెందదని వారు కోర్టుల చుట్టూ తిప్పారని గుర్తు చేశారు. ఈ క్లిష్ట సమయంలో మంత్రి ఫరూక్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వక్ఫ్ బోర్డు సహకారంతో సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులను నియమించి బలమైన వాదనలు వినిపించేలా కృషి చేశారని కొనియాడారు. గత ఏప్రిల్ 24 న సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, సుమారు 300 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుదే అని స్పష్టం చేయడం ముస్లిం మైనార్టీలందరికీ పెద్ద విజయమని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మంత్రి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, పూలమాలలు మరియు శాలువాతో వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల ఆస్తులను, వక్ఫ్ భూములను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "కర్నూలు ఈద్గాకు సంబంధించిన సుమారు 3 ఎకరాల భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా చేజిక్కించుకోవాలని చూశారని ఇది వక్ఫ్ బోర్డుకు చెందదని వారు వాదించారన్నారు. కానీ, మేము వెనకడుగు వేయకుండా వక్ఫ్ బోర్డు ద్వారా సుప్రీంకోర్టులో సమర్థవంతమైన న్యాయవాదులను నియమించి పోరాడాము అని తెలిపారు. "సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు కేవలం 3 ఎకరాల ఈద్గా స్థలానికి మాత్రమే పరిమితం కాదు, దీని పరిధిలోని దాదాపు 300 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుదేనని తేల్చి చెప్పిందన్నారు . ఇది ముస్లిం సమాజం సాధించిన గొప్ప విజయం." అన్నారు. "వక్ఫ్ భూములను ఎవరు ఆక్రమించినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని . ఈ భూమిని ముస్లిం మైనార్టీల సంక్షేమం మరియు మతపరమైన కార్యక్రమాల కోసమే వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ హుబ్లీ , కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్, జమాతే అహలే సున్నత్ నాయకులు, స్థానిక ముస్లిం పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్దిదారుల సమస్యలు పరిష్కరిస్తాం





**ఆదోని (పల్లె వెలుగు):**

టిడ్కో ఇళ్లను పరిశీలించి సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్పతెలుగుదేశం పార్టీ 2014 నుంచి 19 వరకు అధికారంలో ఉన్నప్పుడు కర్నూలు జిల్లా ఆదోని పరిధిలో దాదాపు 4000 టిడ్కో ఇళ్ళు ప్రభుత్వం కట్టించి పేద ప్రజలకు ఇచ్చే లోపు ప్రభుత్వం మారిపోయింది కానీ 2019 నుంచి 2024 ఐదు సంవత్సరంలో టిడ్కో ఇళ్లకు తమ వైయస్సార్ సిపి పార్టీ రంగు తప్ప ఒక చిన్న పని కూడా చేయలేక పోయింది మళ్లీ 2024లో మన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఇంటి కల కలగానే ఉండిపోకూడదని మరమ్మతులు చేసి పేద ప్రజలకు ఇప్పటికే నాలుగు లక్షల ఇళ్లను ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా ఆదోని పరిధిలో టిడ్కో ఇళ్లను ఈరోజు రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ పరిశీలించారు అక్కడున్న ప్రజలు కొన్ని సమస్యలను చెప్పడంతో రేషన్ రావడంలేదని పింఛను ఇంటింటికి ఇవ్వడానికి రావట్లేదని గ్యాస్ సిలిండర్ ఇక్కడ పంపిణీ చేయట్లేదని ప్రైమరీ హెల్త్ సెంటర్ పాఠశాల మరియు ఆశ వర్కర్లు లేరని తెలిపినారు ఆదోని మున్సిపల్ కమిషనర్ మరియు కర్నూల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పరిహారం చేసేలా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు చైర్మన్ అధికార దృష్టికి తీసుకెళ్తానని పిలుపునిచ్చారు.

# పరిపాలనా మరియు భద్రత వైఫల్యాలకు వ్యతిరేకంగా ఎఫ్ డి పి ఐ భారీ నిరసన కార్యక్రమం






**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కడప జిల్లాలో జరిగిన పరిపాలనా వైఫల్యాలు మరియు భద్రత, అమానుష ఘటనలు మరియు ప్రజలపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) ఆధ్వర్యంలో నంద్యాలలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ కడప జిల్లా అల్మాస్‌పేట సర్కిల్ వద్ద జరిగిన ఘటన చాలా బాధాకరం మరియు ఆందోళనకరం. ఈ సంఘటన కేవలం కడప జిల్లాకే పరిమితం కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజలను కలచివేసింది. రాష్ట్రంలో శాంతి సామరస్యాలను కాపాడాల్సిన సమయంలో ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటం దురదృష్టకరం.అని ఈ సందర్భంగా పేర్కొన్నారు..అసెంబ్లీ ప్రెసిడెంట్ ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ "టిప్పు సుల్తాన్ సర్కిల్" పేరుపై గతంలో స్వయాన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్కడ ఒక భవ్యమైన టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని ఆవిష్కరించి, దానిని "టిప్పు సుల్తాన్ సర్కిల్"గా ప్రకటిస్తామని హామీ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అంతేకాకుండా కడప మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో కూడా ఆ సర్కిల్‌కు "టిప్పు సుల్తాన్ సర్కిల్" పేరును తీర్మానించడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటికీ ఆ నిర్ణయం అమలు కాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మరియు ఆవేదనకు కారణమవుతోంది. ఈ సంఘటనపై టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు స్పందించకపోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు..అసెంబ్లీ కమిటీ సభ్యులు కరిముల్లా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్న ప్రజలపై లాఠీచార్జ్ జరగడం మరింత విచారకరం. ఈ ఘటనలో అమాయక ప్రజలు, యువకులు గాయపడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రజల భావోద్వేగాలను గౌరవించాల్సిన సమయంలో బలప్రయోగానికి పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. కడప కార్పొరేషన్ సమావేశంలో పేరును తీర్మానం చేసిన వ్యతిరేకిస్తూ ఒక వర్గం వారు ఆ సెంటర్‌ను మరో పేరుతో పిలవాలని పట్టుబట్టడం వెనుక మతసామరస్యాన్ని దెబ్బతీసి రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశ్యమే స్పష్టంగా కనిపిస్తోంది. ఇటువంటి చర్యలు సమాజంలో విభేదాలను పెంచి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉంది. అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మజీద్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, గాయపడిన వారికి తగిన వైద్య సహాయం అందించాలని, అలాగే "టిప్పు సుల్తాన్ సర్కిల్" నిర్ణయాన్ని అమలు చేసి ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని ఎఫ్ డి పి ఐ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ జిల్లా నాయకులు అబ్దుల్ కలాం, కరిముల్లా, నంద్యాల అసెంబ్లీ నాయకులు జిలాన్, నూరుల్లా, రిద్వాన్ ఆలం, హనీఫ్ అలాగే అయ్యలూరు కానాల గ్రామ పంచాయతీ నాయకులు మరియు వార్డు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.






**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరని యంత్రణ శాంతిభద్రతల పరిర క్షణలో భాగంగా పోలీసు అధికా రులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధి లలో రౌడీ షీటర్లకు నేరచరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. సత్ప్రవర్తనతో జీవించా లని నేర ప్రవృత్తికి స్వస్తి పలకా లని, చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు దూరంగా ఉండాలని సూచిం చారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# నేడు కర్నూలు నగరపాలకలో ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’

**ఉ.9:30 గంటలకే నగరపాలక పిజిఆర్‌యస్**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’ (పిజిఆర్‌యస్) కార్యక్రమాన్ని ఉదయం 09:30 గంటలకే నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇకపై ఈ కార్యక్రమం ఉదయం 09:30 గంటలకే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని చెప్పారు. కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు. ప్రతి ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులకు పంపించి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.

# తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఎయిర్ ఇండియా

**సేవలు, జీతాల్లో కోతకు యాజమాన్యం యోచన**




**న్యూఢిల్లీ : పల్లె వెలుగు మే 10**

మధ్యప్రాచ్యంలోని యుద్ధ పరిస్థితుల ప్రభావంతో ఎయిర్ ఇండియా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితి కొనసాగితే రాబోయే మూడు నెలల్లో విమాన సేవలను 20 శాతం వరకు తగ్గించడంతో పాటు, కొంతమంది ఉద్యోగులను వేతనం లేని సెలవుపై పంపే యోచనలో సంస్థ ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. గురుగ్రామ్‌లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభించినట్లు సమాచారం. ముఖ్యంగా సాంకేతికేతర ఉద్యోగులను బలవంతపు సెలవుపై పంపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల బోనస్‌లలో కోత, జీతాల తగ్గింపు, సాంకేతిక సిబ్బందిని తాత్కాలికంగా తొలగించడం వంటి చర్యలను కూడా యాజమాన్యం పరిశీలిస్తున్నట్లు సమాచారం. వైస్ ప్రెసిడెంట్ స్థాయి కంటే పైస్థాయి అధికారుల జీతాల్లో కోత విధించే ప్రతిపాదన కూడా చర్చలో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ ఇండియా రూ.220 బిలియన్ల నష్టాన్ని నమోదు చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. మధ్యప్రాచ్య ఘర్షణల కారణంగా గగనతల ఆంక్షలు పెరగడం, విమాన ఇంధన ధరలు భారీగా పెరగడం వల్ల నిర్వహణ వ్యయాలు గణనీయంగా అధికమయ్యాయి. ఇప్పటికే సంస్థ సుమారు 500 అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకునే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. అయితే, ఈ అంశాలపై ఎయిర్ ఇండియా అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

# కల్వల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఎం బృందం







**కేసముద్రం, మే 10**

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం కేసముద్రం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న అన్నారు. ఆదివారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో పిఎసిఎస్ కేసముద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం మండల కమిటీ బృందం సందర్శించారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ పది రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించారు. తేమ శాతం అధికంగా ఉండడంతో 8వ తారీకు నుండి బస్తాలు నింపి కాంటాలు ప్రారంభించారు. శనివారం సాయంత్రం వచ్చిన అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడ్డారని, నింపిన బస్తాలు కాంటాలు పెట్టి మిల్లులకు తరలించాలని, తేమపేరుతో ఎలాంటి తరుగు తీయవద్దని, కాంటాలు పెట్టిన వారం లోపు రైతులకు డబ్బులు చెల్లించాలని, మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ త్వరితగతిన చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు, జల్లే జయరాజ్, నీరుటి జలందర్, సుంకరి వెంకన్న, రైతులు పెద్దారపు అశోక్, ధరావత్ రవి, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎం.వెంకట్ రెడ్డి, సపవట్ సజ్జన్, ధరావత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలాన్ని జయించిన ‘సోమనాథ్’

**పల్లె వెలుగు మే 10**

సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి వెయ్యేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ‘సోమనాథ్ స్వాభిమాన పర్వ్’ను పురస్కరించుకుని 2026 ప్రారంభంలో నేనక్కడికి వెళ్లాను. ఇప్పుడు మరోసారి సోమనాథ్‌ను దర్శించుకోబోతున్నాను...సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి వెయ్యేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ‘సోమనాథ్ స్వాభిమాన పర్వ్’ను పురస్కరించుకుని 2026 ప్రారంభంలో నేనక్కడికి వెళ్లాను. ఇప్పుడు మరోసారి సోమనాథ్‌ను దర్శించుకోబోతున్నాను. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయాన్ని అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించి 75 వసంతాలు నిండిన సందర్భంగా మే 11న ఆ పావన క్షేత్రానికి వెళ్తున్నాను. ఆరు నెలలలోపే సోమనాథ్ క్షేత్రానికి సంబంధించి రెండు మహత్తర ఘట్టాల్లో పాల్గొనడం, విధ్వంసం నుంచి సృజన దిశగా సోమనాథ్ మహోజ్వల ప్రస్థానంలో భాగస్వామినవడం నిజంగా నా అదృష్టం. నాగరికతకు సంబంధించి సోమనాథ్ మనకు ఒక సందేశాన్ని అందిస్తోంది. ఆలయం ముందున్న విశాల సముద్రం అమరత్వాన్ని ఆవిష్కరిస్తోంది. తుఫానులెంత భీకరంగా ఉన్నా, అలలు కల్లోలం చేసినా.. ఆత్మగౌరవంతో, శక్తితో పునరుత్తేజాన్ని పొందగలమని సముద్రుని అలలు మనకు చెబుతున్నాయి. ప్రజా చేతనను ఎంతోకాలం అణచిపెట్టలేమని ప్రతి తరానికీ ఈ సాగరం చెబుతున్నట్లుగా అలలు తిరిగి తీరాన్ని చేరుతున్నాయి. మన ప్రాచీన గ్రంథాలిలా చెబుతున్నాయి ‘ప్రభాసం చ పరిక్రమ్య పృథివీక్రమసంభవమ్’. అంటే దివ్యమైన ప్రభాస క్షేత్రం (సోమనాథ్)లో ఒకసారి ప్రదక్షిణ చేస్తే, ఈ భూమండలం చుట్టూ ఒకసారి ప్రదక్షిణ చేసినట్టే! ప్రార్థనల కోసం ఇక్కడికొచ్చే భక్తులు.. శాశ్వతమై, దేదీప్యమై వెలుగొందుతున్న ఈ అద్భుతమైన నాగరికతా ప్రవాహాన్ని అనుభవంలోకి తెచ్చుకుంటారు. ఎన్నో రాజ్యాలు వచ్చాయి... అంతరించిపోయాయి. కాలం మారింది. విజయాలు, వినాశనాల మధ్య నుంచి చరిత్ర సాగిపోయింది. అయినా సోమనాథ్ మన చేతనలో అచంచలంగా నిలిచే ఉంది. నిరంకుశత్వాన్ని ఎదిరించి దృఢంగా నిలిచిన మహనీయులనెందరినో స్మరించుకోవాల్సిన తరుణమిది. లకులిస, సోమశర్మ ఈ ప్రభాస క్షేత్రాన్ని గొప్ప తాత్విక కేంద్రంగా నిలిపారు. వల్లభి చక్రవర్తి మహారాజ నాలుగో ధారసేనుడు శతాబ్దాల కిందటే అక్కడ రెండో ఆలయాన్ని నిర్మించాడు. దండయాత్రలకు ఎదురొడ్డి మన నాగరికతా గౌరవాన్ని నిలబెట్టిన భీమదేవుడు, జయపాలుడు, ఆనందపాలుడు సదా స్మరణీయులు. భోజరాజు కూడా పునర్నిర్మాణానికి సాయం చేశాడని చెబుతారు. గుజరాత్ రాజకీయ, సాంస్కృతిక శక్తిని పునరుద్ధరించడంలో కర్ణదేవుడు, సిద్ధరాజ జయసింహుడు కీలక పాత్ర పోషించారు. భావ బృహస్పతి, కుమారపాల సోలంకి, పాశు పతాచార్యులు ఈ మందిరాన్ని పునర్నిర్మించి.. ఒక గొప్ప ఆరాధన, విద్యాకేంద్రంగా నిలిపారు. విశాలదేవ వాఘేలా, త్రిపురాంతకుడు ఇక్కడి ఆధ్యాత్మిక, మేధో పరంపరను రక్షించారు. ఆలయ విధ్వంసం తర్వాత తిరిగి పూజలు మొదలుపెట్టి మహీపాలదేవుడు, రా ఖంగార్ కీలకంగా నిలిచారు. ప్రస్తుతం 300వ జయంత్యుత్సవాలు జరుగుతున్న పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ అత్యంత క్లిష్ట సమయాల్లోనూ నిరంతరం ఆరాధన కొనసాగేలా చూసి, సోమనాథుని పట్ల భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. యాత్రికుల హక్కులను కాపాడడంలో బరోడా గైక్వాడ్‌లు విశేష కృషి చేశారు. ఎంతో మంది వీరులను కన్న ఈ పుణ్యభూమిలో వీర హమీర్జీ గోహిల్, వీర వేగ్దాజీ భిల్ వంటి సాహసమూర్తుల త్యాగం, ధైర్యసాహసాలు.. సోమనాథుడికి సంబంధించి చెరగని జ్ఞాపకాలు. దేశమంతటా స్వాతంత్ర్యకాంక్ష వెల్లువెత్తుతున్న 1940వ దశకంలో, సర్దార్ పటేల్ వంటి మహోన్నత నాయకుల సారథ్యంలో నవభారత గణతంత్రానికి పునాదులు పడుతున్న వేళ.. ఒక విషయం ఆయనను నిరంతరం కలచివేసింది. అదే సోమనాథ్ ఆలయ స్థితి. అది 1947 నవంబర్ 13. ఆ రోజు దీపావళి. శిథిలావస్థలో ఉన్న ఆ ఆలయ ప్రాంగణంలో నిలబడి, సముద్ర జలాలను చేతిలో తీసుకుని ఆయన ఇలా ప్రకటించారు ‘సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించాలని ఈ (గుజరాతీ) నూతన సంవత్సర శుభవేళ మేం సంకల్పించాం. సౌరాష్ట్ర వాసులారా.. ఇందుకోసం మీరు శక్తివంచన లేకుండా కృషిచేయాలి. అందరూ భాగస్వాములు కావాల్సిన పవిత్ర యజ్ఞమిది’. సర్దార్ పటేల్ పిలుపుతో గుజరాత్ ప్రజలే కాదు, యావద్భారతమూ ఎంతో ఉత్సాహంగా స్పందించింది. కానీ విధివశాత్తూ తానెంతగానో తపించిన ఆ కల సాకారమవడాన్ని సర్దార్ పటేల్ వీక్షించలేకపోయారు. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయ ద్వారాలు ఇంకా భక్తుల కోసం తెరుచుకోకముందే ఆయన ఈ లోకాన్ని వీడారు. అయినప్పటికీ, ఆ ప్రభాస పట్టణ పవిత్ర తీరంలో ఆయన స్ఫూర్తి సజీవంగా నిలిచే ఉంది. ఆయన ఆశయాన్ని కె.ఎం.మున్షీ ముందుకు తీసుకెళ్లగా.. నవానగర్ జామ్‌సాహెబ్ ఆయనకు వెన్నుదన్నుగా నిలిచారు. 1951లో ఆలయ నిర్మాణం









పూర్తయ్యాక ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను ఆహ్వానించాలని నిర్ణయించారు. నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఎంత వ్యతిరేకించినా, వాటన్నింటినీ అధిగమించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ వేడుకకు విచ్చేయడంతో ఆ ఘట్టం మరింత ప్రత్యేకంగా, చరిత్రాత్మకంగా నిలిచింది. ముఖ్యమంత్రిగా నేను బాధ్యతలు స్వీకరించిన 2001 అక్టోబర్ నెల నాకు గుర్తొస్తోంది. సోమనాథ్ ఆలయం తలుపులు తెరుచుకొని 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం గుజరాత్ ప్రభుత్వానికి వచ్చింది. అదే రోజు అంటే, 2001 అక్టోబర్ 31 సర్దార్ పటేల్ 125వ జయంత్యుత్సవాలను నిర్వహించడం యాదృచ్ఛికం. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి, హోం మంత్రి ఎల్‌కే ఆడ్వాణీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తిరుగులేని విశ్వాసం, ప్రేమతో కూడిన దేనినైనా నాశనం చేయలేమని సోమనాథ్ ఆలయం ప్రపంచానికి చాటిచెబుతోందని 1951, మే 11న చేసిన ప్రసంగంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రజల హృదయాల్లో ఈ దేవాలయం చిరస్థాయిగా నిలిచిపోతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఆలయ పునరుద్ధరణతో సర్దార్ పటేల్ కల నెరవేరిందనీ, అయితే ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి ప్రజల జీవితాల్లో సంక్షేమాన్ని పునరుద్ధరించడం అత్యంత ముఖ్యమైనదనీ ఆయన చెప్పారు. ఇవన్నీ ఆయన అందించిన ముఖ్యమైన, స్ఫూర్తిదాయకమైన సందేశాలు. దశాబ్ద కాలానికి పైగా మేం నడుస్తున్న మార్గమిదే. ‘వికాస్ భీ, విరాసత్ భీ’ అనే సూత్రం నుంచి స్ఫూర్తి పొంది సోమనాథ్ నుంచి కాశీ వరకు, కామాఖ్య నుంచి కేదార్‌నాథ్ వరకు, అయోధ్య నుంచి ఉజ్జయిని వరకు, త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు మన ఆధ్యాత్మిక కేంద్రాల సంప్రదాయ స్వరూపాన్ని కాపాడుతూనే.. అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే అవకాశం మా బృందానికి లభించడం అదృష్టంగా భావిస్తున్నాను. వీటితో పాటుగా రవాణా సౌకర్యాలను కూడా మెరుగుపరచడం వల్ల మరింత మంది వీటిని దర్శించుకుంటారు.

# క్రమబద్ధీకరణతోనే ఆస్తికి పూర్తి చట్టబద్ధత : కమిషనర్ చల్లా ఓబులేసు




**ముగిసిన ఎల్ఆర్‌యస్ మేళా.. 4 రోజులపాటు నిర్వహణ**

**110 మందికి అప్రూవల్ ప్రొసీడింగ్స్.. రూ.98.56 లక్షల ఫీజుల వసూళ్లు**

**ప్రతి శుక్రవారం ఎల్ఆర్‌యస్ మేళా నిర్వహణ**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

అనధికార లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడం ద్వారా ఆస్తులకు పూర్తి చట్టబద్ధత లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ప్రజలకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలతో కలిసి నిర్వహించిన ఎల్ఆర్‌యస్ మేళా ఆదివారంతో ముగిసింది. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ భవనంలో కమిషనర్ చల్లా ఓబులేసు దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకున్న వారికి అప్రోవల్ ప్రొసీడింగ్స్ అందజేశారు.నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ మేళాలో విశేష స్పందన లభించిందని కమిషనర్ తెలిపారు. మేళా ద్వారా 110 మందికి అప్రూవల్ ప్రొసీడింగ్స్ జారీ చేయగా, రూ.98.56 లక్షల మేర ఫీజులు వసూలైనట్లు వెల్లడించారు.కర్నూలు నగర పరిధిలో మొత్తం 2,902 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు అందగా, ఇప్పటివరకు 865 దరఖాస్తులు ఆమోదించబడినట్లు తెలిపారు. మరో 565 దరఖాస్తులకు షార్ట్‌ఫాల్ సమాచారం, 426 దరఖాస్తులకు చెల్లింపు సమాచారం అందజేసినట్లు పేర్కొన్నారు.ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లకు చట్టబద్ధత లభించడం వల్ల భవిష్యత్తులో రిజిస్ట్రేషన్, భవన నిర్మాణ అనుమతులు, బ్యాంకు రుణాలు పొందడం, ఆస్తి బదలాయింపు వంటివి సులభమవుతుందని కమిషనర్ వివరించారు. క్రమబద్ధీకరణ చేయించుకోని ప్లాట్లపై భవిష్యత్తులో చట్టపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రజల సౌకర్యార్థం ఇకపై ప్రతి శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఎల్ఆర్‌యస్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలతో హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని కమిషనర్ సూచించారు.

# స్మార్ట్‌ ‘గా ఆలోచిస్తే గృహ రుణాల్లో బోలెడు ఆదా

**పల్లె వెలుగు మే 10**

గృహ రుణాలు తీసుకునేటప్పుడు చెల్లింపు కాలపరిమితి కూడా ముఖ్యమే. ఈ కాలపరిమితి చెల్లింపు సామర్థ్యాన్ని బట్టి వీలైనంత వరకు తక్కువగా ఉండడమే మంచిది. సొంతింటిని సమకూర్చుకోవడం ప్రతి ఒక్కరి కల. ఎక్కువ మందికి ఏదో ఒక బ్యాంకు లేదా గృహ ఫైనాన్స్ కంపెనీ (హెచ్ఎఫ్‌సీ) నుంచి గృహ రుణం తీసుకుంటే గానీ ఈ కల నెరవేరదు. ఈ రుణాలు తీసుకునే ముందే కొద్దిగా తెలివిగా (స్మార్ట్) ఆలోచిస్తే బోలెడు ప్రయోజనాలు. ఆ స్మార్ట్ ఆలోచనలు ఏంటో తెలుసుకుందాం. చెల్లింపు కాలపరిమితి. గృహ రుణాలు తీసుకునేటప్పుడు చెల్లింపు కాలపరిమితి కూడా ముఖ్యమే. ఈ కాలపరిమితి చెల్లింపు సామర్థ్యాన్ని బట్టి వీలైనంత వరకు తక్కువగా ఉండడమే మంచిది. రుణ చెల్లింపుల కోసం ఎక్కువ కాలపరిమితిని ఎంచుకోవడం వల్ల ఈఎంఐల భారం తగ్గినా, ఆఖరికి చూస్తే వడ్డీ చెల్లింపుల భారం భారీగా ఉంటుంది. ఒకవేళ ఎక్కువ కాలాన్ని ఎంచుకున్నా, బోనస్‌లు లేదా ఏవైనా ఆస్తుల అమ్మకం ద్వారా పెద్దమొత్తంలో లాభా లు వస్తే ఆ మొత్తాన్ని గృహ రుణ ముందస్తు చెల్లింపులకు ఉపయోగించండి. దానివల్ల హోమ్ లోన్ త్వరగా తీరిపోవడంతో పాటు వడ్డీల భారమూ తగ్గుతుంది. ఉదాహరణ: ఒక వ్యక్తి 8 శాతం వడ్డీ రేటుతో రూ.కోటి గృహ రుణంగా తీసుకున్నాడనుకుందాం. ఈ రుణాన్ని 15 సంవత్సరాల్లో చెల్లిస్తే నెలకు రూ.95,600 చొప్పున గడువు పూర్తయ్యే సరికి చెల్లించే వడ్డీ మొత్తం రూ.72 లక్షలు అవుతుంది. అదే 25 ఏళ్ల చెల్లింపు కాల పరిమితిని ఎంచుకుంటే నెలకు రూ.77,200 ఈఎంఐ చొప్పున పాతికేళ్లలో అతను చెల్లించే వడ్డీ మొత్తమే రూ.1.32 కోట్లు అవుతుంది. ఇక్కడ 15 సంవత్సరాల కాలపరిమితిలో ఈఎంఐల భారం ఎక్కువగా అనిపించినా, వడ్డీగా చెల్లించే మొత్తం రూ.72 లక్షలు మాత్రమే. అదే పాతికేళ్ల చెల్లింపును ఎంచుకుంటే ఈఎంఐల భారం తగ్గినా, వడ్డీ చెల్లింపుల భారం మాత్రం అసలును మించిపోయింది. స్థోమతకు తగ్గట్టే రుణాలు. ఇటీవల గృహ రుణాల మార్కెట్లోనూ పోటీ పెరిగింది. దీంతో మంచి క్రెడిట్ స్కోరు ఉన్న వ్యక్తుల వివరాలు సేకరించి మా దగ్గర తీసుకుంటే.. మీ వార్షిక ఆదాయం కంటే ఐదారు రెట్లు గృహ రుణంగా ఇస్తామని బ్యాంకులు, హెచ్ఎఫ్‌సీలు ఊదరగొడుతుంటాయి. చూసేందుకు ఈ ఆఫర్లు ఆకర్షణీయంగానే ఉంటాయి. గృహ రుణాలను ఎప్పుడు అర్హతను బట్టిగాక, చెల్లింపు స్థోమతను బట్టి తీసుకోవాలి. నెలవారీ ఖర్చులు, ఇప్పటికే ఉన్న రుణ చెల్లింపులు, జీవిత అవసరాలు, పిల్లల చదువులు, రిటైర్మెంట్ పొదుపు–పెట్టుబడులు, అత్యవసర ఖర్చుల కోసం చేసే పొదుపు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే గృహ రుణం ఎంత తీసుకోవాలి అనే విషయం నిర్ణయించుకోవాలి. ఈఎంఐ చెల్లింపుల భారం నెలవారీ నికర



ఆదాయంలో 35 నుంచి 40 శాతం మించకుండా చూసుకుంటే మంచిది. అంతకుమించితే మాత్రం ఊహించని ఖర్చులు తలెత్తినప్పుడు తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. సహ రుణ గ్రహీత. ఒక్కోసారి ఇల్లు లేదా ఫ్లాట్ కొనేందుకు అవసరమైనంత స్థాయిలో మనకు గృహ రుణం లభించకపోవచ్చు. అలాంటప్పుడు కుటుంబ సభ్యులో నెలవారీ ఆదాయం ఉన్న ఎవరో ఒకరిని సహ రుణ గ్రహీతగా (కో బారోయర్) ఎంచుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రుణ అర్హత పెరగడంతో పాటు మంచి ప్రాపర్టీ కొనుక్కునే అవకాశం ఏర్పడుతుంది. రుణ చెల్లింపుల భారం ఇద్దరి మీద ఉంటుంది కాబట్టి ఈఎంఐల చెల్లింపుల భారమూ తగ్గుతుంది. ఇలా చేయడం వల్ల కో బారోయర్లు ఇద్దరికీ పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. అయితే ఇద్దరిలో ఏ ఒక్కరు ఈఎంఐల చెల్లింపుల్లో విఫలమైనా, ఆ ప్రభావం ఇద్దరి క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది. ఎంపికలో జాగ్రత్తలు. కొనే ఇంటిని ఎంపిక చేసుకునేటప్పుడు ధరలు బేరీజు వేసుకున్నట్టే, గృహ రుణా లు తీసుకునేటప్పుడు అనేక విషయాలు జాగ్రత్తగా గమనించాలి. ముఖ్యంగా వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీపేమెంట్ చార్జీలు, రుణ చెల్లింపు కాలపరిమితులను క్షుణ్ణంగా పోల్చి చూసుకోవాలి. వడ్డీ రేటు అర శాతం తగ్గినా, దీర్ఘకాలంలో వడ్డీ రూపంలో చాలా ఆదా అవుతుంది. వడ్డీ రేటులో కూడా ఫిక్స్‌డ్ లేక ఫ్లోటింగ్ వడ్డీ రేటా అనేది ముందే నిర్ణయించుకోవాలి. ఫ్లోటింగ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు మార్చినప్పుడల్లా మీ గృహ రుణ వడ్డీ రేటు మారుతుంది. అదే ఫిక్స్‌డ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించినా, ఆదాయ పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. అయితే ఇద్దరిలో ఏ ఒక్కరు ఈఎంఐల చెల్లింపుల్లో విఫలమైనా, ఆ ప్రభావం ఇద్దరి క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది. ఎంపికలో జాగ్రత్తలు. కొనే ఇంటిని ఎంపిక చేసుకునేటప్పుడు ధరలు బేరీజు వేసుకున్నట్టే, గృహ రుణా లు తీసుకునేటప్పుడు అనేక విషయాలు జాగ్రత్తగా గమనించాలి. బ్యాంకులు ఆ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు బదిలీ చేసేందుకు చాలా కాలం పడుతుంది. వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ చార్జీలతో పాటు ఖాతాదారులకు బ్యాంకు సకాలంలో అందించే సేవలు కూడా ముఖ్యమే. రుణగ్రహీత బాధ్యత. తీసుకున్న గృహ రుణాన్ని సకాలంలో చెల్లించడం రుణ గ్రహీత బాధ్యత. ఈఎంఐల చెల్లింపుల్లో ఏ మాత్రం విఫలమైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. పెనాల్టీలతో పాటు అధిక వడ్డీల భారం పడుతుంది. అవసరమైనంత స్థాయిలో మనకు గృహ రుణం లభించకపోవచ్చు. అలాంటప్పుడు కుటుంబ సభ్యులో నెలవారీ ఆదాయం ఉన్న ఎవరో ఒకరిని సహ రుణ గ్రహీతగా (కో బారోయర్) ఎంచుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రుణ అర్హత పెరగడంతో పాటు మంచి ప్రాపర్టీ కొనుక్కునే అవకాశం ఏర్పడుతుంది. రుణ చెల్లింపుల భారం ఇద్దరి మీద ఉంటుంది కాబట్టి ఈఎంఐల చెల్లింపుల భారమూ తగ్గుతుంది. ఇలా చేయడం వల్ల కో బారోయర్లు ఇద్దరికీ పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. అయితే ఇద్దరిలో ఏ ఒక్కరు ఈఎంఐల చెల్లింపుల్లో విఫలమైనా, ఆ ప్రభావం ఇద్దరి క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది. ఎంపికలో జాగ్రత్తలు. కొనే ఇంటిని ఎంపిక చేసుకునేటప్పుడు ధరలు బేరీజు వేసుకున్నట్టే, గృహ రుణా లు తీసుకునేటప్పుడు అనేక విషయాలు జాగ్రత్తగా గమనించాలి. ముఖ్యంగా వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీపేమెంట్ చార్జీలు, రుణ చెల్లింపు కాలపరిమితులను క్షుణ్ణంగా పోల్చి చూసుకోవాలి. వడ్డీ రేటు అర శాతం తగ్గినా, దీర్ఘకాలంలో వడ్డీ రూపంలో చాలా ఆదా అవుతుంది. వడ్డీ రేటులో కూడా ఫిక్స్‌డ్ లేక ఫ్లోటింగ్ వడ్డీ రేటా అనేది ముందే నిర్ణయించుకోవాలి. ఫ్లోటింగ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు మార్చినప్పుడల్లా మీ గృహ రుణ వడ్డీ రేటు మారుతుంది. అదే ఫిక్స్‌డ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించినా, బ్యాంకులు ఆ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు బదిలీ చేసేందుకు చాలా కాలం పడుతుంది. వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ చార్జీలతో పాటు ఖాతాదారులకు బ్యాంకు సకాలంలో అందించే సేవలు కూడా ముఖ్యమే. రుణగ్రహీత బాధ్యత. తీసుకున్న గృహ రుణాన్ని సకాలంలో చెల్లించడం రుణ గ్రహీత బాధ్యత. ఈఎంఐల చెల్లింపుల్లో ఏ మాత్రం విఫలమైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి.వీటన్నిటికంటే పెద్ద నష్టం ఈఎంఐ ల చెల్లింపుల్లో ఏ మాత్రం ఆలస్యమైనా అది ఆయా వ్యక్తుల క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది. క్రెడిట్ స్కోరు దెబ్బతింటే కొత్త రుణాలు లేదా క్రెడిట్ కార్డులు తీసుకోవడం కష్టమవుతుంది. దీర్ఘకాలం పాటు ఈఎంఐలు చెల్లించ లేకపోతే బ్యాంకు ఆ ఇల్లు లేదా ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకుని, తన బకాయిలు రాబట్టుకుంటుంది. ఇలాంటి పరిస్థితి రాకూడదనుకుంటే గృహ రుణాలు తీసుకునే వ్యక్తులు కనీసం 6 నుంచి 12 నెలల ఈఎంఐలకు సరిపడా అత్యవసర ఫండ్ ఏర్పాటు చేసుకోవాలి. చెల్లింపుల్లో తాత్కాలిక ఇబ్బందులు ఏర్పడితే బ్యాంకులకు ముందుగానే తెలియజేయడడం మంచిది. అలాంటప్పుడు ఖాతాదారుడి ట్రాక్ రికార్డు ఆధారంగా బ్యాంకులు కూడా ఈఎంఐ చెల్లింపుల్లో కొంత ఊరట కల్పించే అవకాశం ఉంది.

# ఫర్నిచర్ ధరలకు రెక్కలు

**పశ్చిమాసియా పరిస్థితులతో ముడి సరుకుకు ఇబ్బందులు**

**పాలిషింగ్, ప్యాకేజ్, ఫోమ్ ధరలు పైపైకి**

**డిజైన్‌కేఫ్ వెల్లడి**




**న్యూఢిల్లీ :**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు యుద్ధ క్షేత్రానికి దూరంగా ఉన్న సామాన్యుల గదుల వరకు చేరుతున్నాయి. అమెరికా యుద్ధోన్మాదం కారణంగా సరఫరా గొలుసులో తలెత్తిన ఆటంకాలు సోఫాలు, వార్డ్‌రోబ్‌లు, మాడ్యులర్ కిచెన్‌ల తయారీ వ్యయాన్ని భారీగా పెంచాయి. ముఖ్యంగా ప్యాకేజింగ్ ఖర్చులు 70 శాతం, పెట్రోలియం ఆధారిత ఉత్పత్తులైన లాక్వెర్, పాలిషింగ్ మెటీరియల్స్ 25 శాతం, ఫోమ్ ధరలు 45 శాతానికి పైగా పెరిగాయని ఆరెంజ్ ట్రీ వంటి ప్రముఖ బ్రాండ్లు వెల్లడించాయి. ప్రస్తుతానికి కంపెనీలే ఈ భారాన్ని భరిస్తున్నప్పటికీ త్వరలోనే కొత్త కస్టమర్లపై 10 నుండి 15 శాతం వరకు ధరల భారం పడే అవకాశం ఉందని డిజైన్‌కేఫ్ అంచనా వేస్తోంది. ప్లైవుడ్ రంగానికి అవసరమైన మిథనాల్, రెసిన్ వంటి కీలక రసాయనాల కోసం భారత్ ఎక్కువగా మధ్యప్రాచ్యంపైనే ఆధారపడు తోంది. అమెరికా,ఇజ్రా యెల్, ఇరాన్ మధ్య ఘర్షణల వల్ల ముడి చమురు ధరలు పెరగడం, రసాయనాల సరఫరాలో అనిశ్చితి ఏర్పడటం తయారీ ఖర్చులను పెంచింది. దీనికి తోడు అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో రవాణాకు ఆటంకాలు కలగడం వల్ల షిప్పింగ్ ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయి. గతంలో అమెరికాకు చేరుకోవడానికి నెల రోజులు పట్టే షిప్‌మెంట్‌లు ఇప్పుడు ఏకంగా 45 నుండి 60 రోజులు పడుతుండటంతో కంపెనీల డెలివరీ సమయాలు, లాభాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రవాణా ఖర్చులు తగ్గకపోతే, సామాన్యుడు కొత్త సోఫా కొనుక్కోవడం మరింత భారం కాక తప్పదు.

# సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కలెక్టరేట్ వద్ద విఒఎల ధర్నా -ఏలూరు అర్బన్**




వెలుగు విఒఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి వెలుగు విఒఎ యానిమేటర్ల ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు జిల్లావ్యాప్తంగా విఒఎలు హాజరయ్యారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని కోరుతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సుభాషిణి, జిల్లా గౌరవాధ్యక్షులు డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనలో కీలకంగా పని చేస్తున్న విఒఎలకు కనీస వేతనాలు పెంచకుండా పని చేయించుకోవడం దారుణమన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్త్రీ నిధి ఇన్సెంటివ్స్, బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు వెంటనే నిలిపివేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే విఒఎల సమస్యలు పరిష్కరించాలని, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు, డిఆర్‌డిఎ పీడీకి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా సహాయ కార్యదర్శి పార్వతి, ఉపాధ్యక్షులు విజయకుమారి, ఇందిరా, లక్ష్మీదేవి, లలిత కుమారి, కుమారి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# గాజాపై ఇజ్రాయిల్ దాడి -పోలీస్ అధికారులు సహా ముగ్గురు మృతి

**కైరో : ( పల్లె వెలుగు ) :**

గాజాపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో హమాస్ నేతృత్వంలోని ఇద్దరు పోలీస్ అధికారులు సహా ముగ్గురు పాలస్తీనియన్లు మరణించినట్లు ఆరోగ్య అధికారులు ఆదివారం తెలిపారు. ఈ హింసాకాండ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టం చేస్తోంది. గాజా స్ట్రిప్ లోని మఘాజీ శరణార్థి శిబిరంపై జరిగిన వైమానిక దాడిలో ఒక వ్యక్తి మరణించగా, ఖాన్ యూనుస్ లోని నేర నిరోధక పోలీస్ దళం అధ్యక్షుడు వెస్సాం అబ్దెల్ హాది, ఆయన సహాయకుడు కూడా మరణించారని హమాస్ నేతృత్వంలోని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. గాజాలోని పోలీస్ దళంపై ఇజ్రాయిల్ దాడులను తీవ్రతరం చేసిందని గతంలో జాతీయ మీడియా నివేదించిన సంగతి తెలిసిందే. ఈ రెండు ఘటనలపై ఇజ్రాయిల్ సైన్యం స్పందించలేదు.

# నల్లమల ఘాట్ రోడ్డులో లారీ బోల్తా -క్లీనర్ మృతి











**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం నల్లమల ఘాట్ రోడ్డులోని దొరవారి వంతెన సమీపంలో ఓ లారీ కొండను ఢీకొట్టి బోల్తాపడిన సంఘటనలో ఒకరు మృతి ఘటన ఆదివారం చోటు చేసుకుంది. మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఒంగోలు నుంచి కర్నాటక రాష్ట్రం బళ్లారికి 24 టయర్ల లారీ ఇనుప కడ్డీలలోడుతో వెళ్లుతోంది. నల్లమల అడవిలోని దొరబావి వంతెన సమీపంలోని మలుపు వద్దకు లారీ వచ్చే సరికి బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. డ్రైవర్ గోళ్ల గోపీ అదుపుచేసే క్రమంలో కొండను ఢీకొట్టారు. లారీ కిందపడుతున్నట్లుగా గుర్తించిన క్లీనర్ ప్రసాద్ లారీలో నుంచి కిందకు దూకి ప్రాణాలు రక్షించుకునేందుకు ప్రయత్నించాడు. అయితే లారీ ఇంజిన్ ఉన్న భాగం ఇతనిపై పడగా అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ లారీ వెనుక భాగంలోనే సత్యసాయి జిల్లా రామగిరి మండలం కలికిరి వారిపల్లె గ్రామానికి చెందిన సంఘం పరంధామయ్య తమ స్వంత స్కార్పియో వాహనంలో విజయవాడలో తమ పిల్లవాడిని చదువుకోసం వదిలే నిమిత్తంలో వెళ్లి వస్తున్నారు. అయితే లారీపై ఉన్న ఇనుప భారీ కడ్డీలు స్కార్పియో బానెట్పై పడటంతో ఇంజిన్ ధ్వంసమైంది. ఈ వాహనం డ్రైవర్ లారీ కిందపడుతున్న పరిస్థితిని చూస్తూ వాహనాన్ని వెనక్కి తీస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. స్కార్పియో డ్రైవర్ అప్రమత్తంగా లేకపోయి ఉంటే అందరం ప్రాణాలు కోల్పోవలసి వచ్చేదని బాధితులు తెలిపారు. దీంతో నంద్యాల -గిద్దలూరు రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.నంద్యాల ఏఎస్పీ మందా జావళి ఘటన ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసుకు సంబంధించిన విషయాలపై పోలీసులకు మార్గదర్శనం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వానికి తరలించామన్నారు.

## మాజీ ఎమ్మెల్యే, కె. చెన్నకేశవరెడ్డి ని పరామర్శించిన మాజీ ఎంపీ బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే -10**

ఎమ్మిగనూరు పట్టణంలోని యం.జి పెట్రోల్ బంకు వెనుక ఉన్న తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు శ్రీ కె. చెన్నకేశవరెడ్డి ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక మరియు ఆమె భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో శస్త్రచికిత్స చేయించుకున్న కె. చెన్నకేశవరెడ్డి ప్రస్తుతం వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బుట్టా రేణుక , బుట్టా శివ నీలకంఠ ప్రత్యేకంగా ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజల మధ్య చురుకుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ కె. రాజీవ్ రెడ్డి ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి.ఆర్. బసిరెడ్డి ఉన్నారు.

## మహిళల భద్రతే లక్ష్యం 'శక్తి'గా నిలుద్దాం

ప్యాపిలి : మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ భారతి, డోన్ టౌన్ ఇన్‌ఛార్జ్ సీఐ ఇంతియాజ్ భాష, ప్యాపీలి ఎస్సై నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం ప్యాపిలి పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల తహసీల్దార్ భారతి, శక్తి టీం ఇన్‌ఛార్జి మమత, ప్యాపిలి ఎస్సై నాగార్జున సమక్షంలో జరిగిన ఈ సదస్సుకు సుమారు 200 మంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు ఆపదలో ఉన్నప్పుడు స్మార్ట్ ఫోన్‌లోని 'శక్తి యాప్' ఏ విధంగా రక్షణ కవచంలా పనిచేస్తుందో డెమో ద్వారా వివరించారు. ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టం ప్రాధాన్యతను వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలను హెచ్చరించారు. బాలికల ఎదుగుదల, వారి రక్షణ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. మహిళలకు రక్షణ కల్పించడమే పోలీసు మండపం మహిళా కమిటీ, అంగన్‌వాడి సభ్యులు పాల్గొన్నారు.

# నానాజిపూర్ చెరువులో మృతదేహం

**రంగారెడ్డి శంషాబాద్ (పల్లె వెలుగు ప్రతినిధి )**

కేసు యొక్క వివరములు ఏమనగా తేదీ: 08.05.2026 నాడు ఫిర్యాదుదారుడు అతని కుటుంబ సభ్యులతో కలిసి నానాజిపూర్ గ్రామంలో తేదీ: 09.05.2026 నాడు వారి బంధువుల యొక్క ఇంట్లో గృహ ప్రవేశం ఉన్నందున నానాజిపూర్ గ్రామానికి వచ్చినారు. నాడు సమయం అందాజ ఉదయం గంటలకి ఫిర్యాదుదారుడి బంధువుల ఇంట్లో పూజ జరుగుతుండగా ఫిర్యాదుదారుడి చిన్న కొడుకు అయిన శివచారం , స్టూడెంట్, ఇతనిని కొబ్బరికాయలు తీసుకురమ్మని షాప్ కి పంపించగా, షాప్ కి వెళ్ళి కొబ్బరికాయలు తీసుకువచ్చి ఇంట్లో ఇచ్చి, ఫిర్యాదుదారుడిని 500/- రుపాయలు ఇవ్వమని అడగగా ఫిర్యాదుదారుడు నా వద్ద లేవు అని చెప్పగా, అదే సమయంలో అందాజ మద్యాహ్నం ఫిర్యాదుదారుడి చిన్న కొడుకు అయిన శివ చరణ్ అతని పెద్దకొడుకైన కి బహిర్భుమి కి వెళ్తున్నాను అని చెప్పి బైక్ గల దానిని తీసుకొని వెళ్ళి పోయాడు. ఎంత సేపటికి తన చిన్న కొడుకు శివ చరణ్ తిరిగి రాకపోవడంతో అతని యొక్క ఫోన్ నెంబర్ కి ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ అని వస్తున్నది అని. తరువాత ఫిర్యాదుదారుడు అతని చిన్న కొడుకు అయిన శివ చరణ్ గురించి వెతుకుతుండగా వారికి నానాజిపూర్ వాగు దగ్గర ఉన్న హనుమాన్ గుడి వద్ద అట్టి బైక్ గలది కనిపించింది. తరువాత ఫిర్యాదుదారుడు తన కొడుకు గురించి చుట్టుప్రక్కల ప్రాంతాలలో మరియు వారి బంధువులను అడిగి తెలుసుకొనగా ఎక్కడ కూడా అతని కొడుకు యొక్క ఆచూకీ లభించలేదు అని. ఇట్టి విషయం పై ఫిర్యాదుదారుడు ూూ కు వచ్చి ఫిర్యాదు చేయగా, ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునాడగా,. నానజిపూర్ గ్రామస్తులు డైల్ 100 కు ఫోన్ చేసి, నానజిపూర్ వాగు లో ఒక గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి వాగులోని నీటి పై తెలియున్నాడు అని తెల్పగా, పోలీసు వారు అక్కికి వెళ్ళి చూసేసరికి నిన్న తప్పిపోయిన అబ్బాయి అగు శివ చరణ్ అని



గుర్తించినారు. ఇట్టి ఫిర్యాదుదారుడి యొక్క చిన్న కొడుకు అయిన శివ చరణ్ బహిర్భుమి కి అని వెళ్ళి ప్రమాదవశాత్తూ వాగులోని నీటి లో పడి చనిపోయినట్టుగా వున్నది, తదుపరి శివ చరణ్ ఎశీసఎని ఉస్మానియాకు తరలించడం జరిగింది మార్చ్చరి కి శవ పంచనామా నిమిత్తం తరలించినాము, ఇట్టి విషయం పై దర్యాప్తు చేస్తున్నాము పిఎస్. శంషాబాద్, ఫ్యూచర్ సిటి

## 'పోలవరం'తో రాష్ట్రం సస్యశ్యామలం

**రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**

**పోలవరం ప్రాజెక్టు సందర్శన, అధికారులతో సమీక్ష**



**ఏలూరు ప్రతినిధి, పోలవరం :**

2027 మార్చినాటికి పూర్తిస్థాయిలో మొదటిదశ నిర్వాసితుల తరలింపు : మంత్రి నిమ్మల. పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు వరప్రదాయని అని, ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని, నిర్దేశించిన సమయంలోగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. గురువారం పోలవరం ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ప్రాజెక్టు వివరాలను గవర్నర్‌కు మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధానమైన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ఈ రోజే పూర్తయినట్లు చెప్పారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందుగానే ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేసే లక్ష్యంతో సిఎం ఉన్నారన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి, ఆర్అండ్ఆర్ నిమిత్తం 91,949 ఎకరాలు సేకరించడం జరిగిందని, మొదటి దశ నిర్మాణంలో 38,060 నిర్వాసిత కుటుంబాలకుగాను 16, 291 మందిని తరలించామని వివరించారు. 2027 మార్చి లోగా మిగిలిన 21,297 నిర్వాసిత కుటుంబాలను తరలించి ప్రాజెక్ట్ ద్వారా నీటిని విడుదల చేస్తామని గవర్నర్‌కు వివరించారు. ప్రాజెక్ట్‌కు ఇంతవరకూ రూ.27,013 కోట్ల ఖర్చు చేయడం జరిగిందన్నారు. నిర్వాసితులకు అమలు చేస్తున్న పునరావాస కార్యక్రమాలను అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. 440 రోజుల్లో డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేశాం : మంత్రి నిమ్మల రామానాయుడు 1,372 మీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని 440 రోజుల్లో పూర్తిచేశామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గవర్నర్ పర్యటన ముగించుకుని వెళ్లిన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా మరో రూ. వెయ్యి కోట్లు ఖర్చయ్యిందన్నారు. 2025 జనవరి 18న డయాఫ్రం వాల్ కాంక్రీట్ నిర్మాణ పనులు మొదలుపెట్టామని, డయాఫ్రం వాల్ నిర్మాణంతో పాటే సమాంతరంగా ఇసిఆర్ఎఫ్ డ్యాం పనులు జరుగుతున్నాయని తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యే నాటికి పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి, అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకువెళ్లేలా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

## పుష్కరాలకు ముందే పోలవరం పూర్తికి సన్నాహాలు:మంత్రి నిమ్మల

**పోలవరం :**



విదేశీ నిపుణుల సూచనలతో నాణ్యతలో రాజీ లేకుండా గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తికి సన్నాహాలు చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రంవాల్ నిర్మాణం, గ్యాప్-1, గ్యాప్-2, ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం ప్రాంతాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు కార్యాలయంలో జలవనరులశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూడ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వ పాలన నిర్లక్ష్యం వల్ల ధ్వంసమైన డయాఫ్రంవాల్‌ను సరిచేస్తే సరిపోతుందని నిపుణులు చెప్పినా నాణ్యత, ప్రజా భద్రతల విషయంలో రాజీ పడకూడదనే కొత్త డయా ఫ్రంవాల్ నిర్మించామని తెలిపారు. కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం 1,372 మీటర్లకుగాను 1300 మీటర్ల వరకూ పనులు పూర్తయ్యాయని, ఈ నెలాఖరు నాటికి డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ప్రాజెక్టు ప్రధాన కాలువల అనుసంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 'మా వల్లే మీకు పరిహారం వచ్చిందంటూ' దళారులు, మధ్యవర్తులు నిర్వాసితులను మోసం చేస్తున్నారని, ఇటువంటి వారి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. మోసాలకు పాల్పడే వారి పట్ల నిర్వాసితులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టు ప్రధాన కాలువల అనుసంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 'మా వల్లే మీకు పరిహారం వచ్చిందంటూ' దళారులు, మధ్యవర్తులు ప్రాజెక్టు ప్రధాన కాలువల అనుసంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 'మా వల్లే మీకు పరిహారం వచ్చిందంటూ' దళారులు, మధ్యవర్తులు ఈ సమావేశంలో జలవనరులశాఖ గౌరవ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు అడ్మిన్ అభిషేక్, ఎస్ఐ రామచంద్రరావు మేఘా కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ ప్రేమకు ప్రత్యామ్నాయం ఉందా

ఆకాశమంత అనురాగం, అంతరి క్షమంత సహనం, ఎవరెస్టుతో వ్యక్తిత్వం, మహోన్నత ప్రేమ శిఖరం అమ్మ. మాతృమూర్తి త్యాగానికి ప్రత్యామ్నాయం లేదు. 1914లో అమెరికన్ అన్నా జార్విస్ ప్రారంభించిన మాతృ దినోత్సవం ప్రతియేటా మే రెండో ఆదివారం, అనగా 10 మే 2026 రోజున ప్రపంచవ్యాప్తంగా “జాతీయ మాతృదినోత్సవం” లేదా “నేషనల్ మదర్స్ డే”గా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జాతీయ మాతృ దినోత్సవం -2026 ఇతివృత్తంగా “గొప్ప భారం దించడం” అనబడే అంశాన్ని తీసుకొని తల్లి మోస్తున్న భారీ మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని ప్రచారం చేస్తున్నారు. అమ్మ ప్రేమను వ్యక్తం చేయడానికి అక్షరాలు చాలవు. నవమాసాలు మోసి, ప్రసవ వేదన భరించి, ఆలనాపాలనా చూసి, అన్నీ తానై సేవలు చేసిన తల్లికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. మన ముందు నిలిచిన ఆది దేవుళ్లు అమ్మనాన్నలు మాత్రమే. నిస్వార్థతకు, నిజాయితీ కలిగిన ప్రేమకు, కొండంత త్యాగశీలతకు, అనిర్వచనీయ సురక్ష కవచాన్ని నిర్మించడానికి నిలువెత్తు నిదర్శనం అమ్మ. అమ్మకు పదవి విరమణ లేదు. పిల్లల కోసం తపించని రోజు ఉండదు. పిల్లల సేవలో అలసట ఎరుగదు. అమ్మ చనుబాల కన్న అమృతం లేదు. అమ్మ చేతి ముద్ద కన్న రుచి మరొకటి లేదు. బిడ్డ జీవితంలో ఉపాధ్యాయురాలు పాఠ్యాంశాలను నేర్పితే, అనంతజ్ఞాని వలె అమ్మ జీవిత పాఠాలను నేర్పుతుంది. బిడ్డకు తడబడే బుడిబుడి తొలి అడుగులు వేయడం నేర్పుతుంది. నిరక్షరాస్యులు తానైన అనంత లోకజ్ఞానాన్ని అమ్మ నూరి పోస్తుంది, తొలి పలుకులు నేర్పుతుంది. కలికాలం సుఖ సంతోషాలతో ఉండమని దీవిస్తుంది, దాని కోసం ఆరాటపోరాటాలు చేస్తుంది. అమ్మ కొంగు బిడ్డకు ఊతకర్ర, కొండంత అండ. చంక నెత్తుకొని లోకాన్ని పరిచయం చేస్తుంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అన్న పెద్దలు సైతం తొలి గౌరవం అమ్మకే ఇచ్చారు. కింద పడిన ప్రతి సారి లేచి నడవమని చెప్పకనే జీవన పోరాటాన్ని నేర్పుతుంది. తల్లి నిస్వార్థ ప్రేమకు ప్రతీక. పిల్లల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తుంది అమ్మ. దయ, కరుణ, త్యాగం, నిస్వార్థం, ప్రేమల నిలువెత్తు కలబోత అమ్మ. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. అమ్మ చల్లని ఒడిలో మొదలైన జన్మ ఆసాంతం గెలుపోటముల తాపాల మిశ్రమమే. అనేక రకాల ప్రేమల్లో స్వచ్ఛమైనది తల్లి ప్రేమ. అమ్మంటే త్యాగమే కాదు, ఓ విలక్షణ వ్యక్తిత్వం, ఆశావహ దృక్కోణం. అమ్మ ఓ అనంత విశ్వవిద్యాలయం, ఓ తడారని ప్రేమామృతం. మనం ఏడుస్తున్నపుడు ప్రసవ వేదన మరిచి అమ్మ సంతోషపడే క్షణాలు మనం పుట్టిన తొలి గడియలు మాత్రమే. అమ్మ కడుపు చల్లగా, అమ్మ మనసు నిండుగా, అమ్మ ఒడి మెత్తగా, అమ్మ ప్రేమ స్వచ్ఛంగా ఉంటుందని మనందరికీ తెలుసు. కాలం మారుతోంది. తరాలు మారుతున్నాయి. విలువలు కొత్త రూపం దాల్చుతున్నాయి. ప్రేమకు నిర్వచనం మారుతున్నది. స్నేహ భావాలు బలహీన పడుతున్నాయి. అను బంధాలు పతనం అవుతున్నాయి. అన్నీ సంపద చుట్టు



తిరుగుతున్నాయి. కాని అమ్మ ప్రేమ మాత్రం కాలకాలం సుస్థిరం, శాశ్వతం. నేటి వేగవంతమైన జీవన పోరాటంలో అమ్మతో నిత్యం గడపడం భారత కుటుంబాల్లో సహితం అసాధ్యంగా తోస్తున్నది. కలికాలం సుఖ సంతోషాలతో ఉండమని దీవిస్తుంది, దాని కోసం ఆరాటపోరాటాలు చేస్తుంది. అమ్మ కొంగు బిడ్డకు ఊతకర్ర, కొండంత అండ. చంక నెత్తుకొని లోకాన్ని పరిచయం చేస్తుంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అన్న పెద్దలు సైతం తొలి గౌరవం అమ్మకే ఇచ్చారు. కింద పడిన ప్రతి సారి లేచి నడవమని చెప్పకనే జీవన పోరాటాన్ని నేర్పుతుంది. తల్లి నిస్వార్థ ప్రేమకు ప్రతీక. పిల్లల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తుంది అమ్మ. దయ, కరుణ, త్యాగం, నిస్వార్థం, ప్రేమల నిలువెత్తు కలబోత అమ్మ. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. అమ్మ చల్లని ఒడిలో మొదలైన జన్మ ఆసాంతం గెలుపోటముల తాపాల మిశ్రమమే. అనేక రకాల ప్రేమల్లో స్వచ్ఛమైనది తల్లి ప్రేమ. అమ్మంటే త్యాగమే కాదు, ఓ విలక్షణ వ్యక్తిత్వం, ఆశావహ దృక్కోణం. అమ్మ ఓ అనంత విశ్వవిద్యాలయం, ఓ తడారని ప్రేమామృతం. మనం ఏడుస్తున్నపుడు ప్రసవ వేదన మరిచి అమ్మ సంతోషపడే క్షణాలు మనం పుట్టిన తొలి గడియలు మాత్రమే. అమ్మ కడుపు చల్లగా, అమ్మ మనసు నిండుగా, అమ్మ ఒడి మెత్తగా, అమ్మ ప్రేమ స్వచ్ఛంగా ఉంటుందని మనందరికీ తెలుసు. కాలం మారుతోంది. తరాలు మారుతున్నాయి. విలువలు కొత్త రూపం దాల్చుతున్నాయి. ప్రేమకు నిర్వచనం మారుతున్నది. స్నేహ భావాలు బలహీన పడుతున్నాయి. అను బంధాలు పతనం అవుతున్నాయి. అన్నీ సంపద చుట్టు తిరుగుతున్నాయి. కాని అమ్మ ప్రేమ మాత్రం కాలకాలం సుస్థిరం, శాశ్వతం. నేటి వేగవంతమైన జీవన పోరాటంలో అమ్మతో నిత్యం గడపడం భారత కుటుంబాల్లో సహితం అసాధ్యంగా తోస్తున్నది. కలికాలం సుఖ సంతోషాలతో ఉండమని దీవిస్తుంది, దాని కోసం ఆరాటపోరాటాలు చేస్తుంది. అమ్మ కొంగు బిడ్డకు ఊతకర్ర, కొండంత అండ. చంక నెత్తుకొని లోకాన్ని పరిచయం చేస్తుంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అన్న పెద్దలు సైతం తొలి గౌరవం అమ్మకే ఇచ్చారు. కింద పడిన ప్రతి సారి లేచి నడవమని చెప్పకనే జీవన పోరాటాన్ని నేర్పుతుంది. తల్లి నిస్వార్థ ప్రేమకు ప్రతీక. పిల్లల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా

నిలుస్తుంది అమ్మ. దయ, కరుణ, త్యాగం, నిస్వార్థం, ప్రేమల నిలువెత్తు కలబోత అమ్మ. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. అమ్మ చల్లని ఒడిలో మొదలైన జన్మ ఆసాంతం గెలుపోటముల తాపాల మిశ్రమమే. అనేక రకాల ప్రేమల్లో స్వచ్ఛమైనది తల్లి ప్రేమ. అమ్మంటే త్యాగమే కాదు, ఓ విలక్షణ వ్యక్తిత్వం, ఆశావహ దృక్కోణం. అమ్మ ఓ అనంత విశ్వవిద్యాలయం, ఓ తడారని ప్రేమామృతం. మనం ఏడుస్తున్నపుడు ప్రసవ వేదన మరిచి అమ్మ సంతోషపడే క్షణాలు మనం పుట్టిన తొలి గడియలు మాత్రమే. అమ్మ కడుపు చల్లగా, అమ్మ మనసు నిండుగా, అమ్మ ఒడి మెత్తగా, అమ్మ ప్రేమ స్వచ్ఛంగా ఉంటుందని మనందరికీ తెలుసు. కాలం మారుతోంది. తరాలు మారుతున్నాయి. విలువలు కొత్త రూపం దాల్చుతున్నాయి. ప్రేమకు నిర్వచనం మారుతున్నది. స్నేహ భావాలు బలహీన పడుతున్నాయి. అను బంధాలు పతనం అవుతున్నాయి. అన్నీ సంపద చుట్టు తిరుగుతున్నాయి. కాని అమ్మ ప్రేమ మాత్రం కాలకాలం సుస్థిరం, శాశ్వతం. నేటి వేగవంతమైన జీవన పోరాటంలో అమ్మతో నిత్యం గడపడం భారత కుటుంబాల్లో సహితం అసాధ్యంగా తోస్తున్నది. కలికాలం సుఖ సంతోషాలతో ఉండమని దీవిస్తుంది, దాని కోసం ఆరాటపోరాటాలు చేస్తుంది. అమ్మ కొంగు బిడ్డకు ఊతకర్ర, కొండంత అండ. చంక నెత్తుకొని లోకాన్ని పరిచయం చేస్తుంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అన్న పెద్దలు సైతం తొలి గౌరవం అమ్మకే ఇచ్చారు. కింద పడిన ప్రతి సారి లేచి నడవమని చెప్పకనే జీవన పోరాటాన్ని నేర్పుతుంది. తల్లి నిస్వార్థ ప్రేమకు ప్రతీక. పిల్లల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తుంది అమ్మ. దయ, కరుణ, త్యాగం, నిస్వార్థం, ప్రేమల నిలువెత్తు కలబోత అమ్మ. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. అమ్మ చల్లని ఒడిలో మొదలైన జన్మ ఆసాంతం గెలుపోటముల తాపాల మిశ్రమమే. అనేక రకాల ప్రేమల్లో స్వచ్ఛమైనది తల్లి ప్రేమ. అమ్మంటే త్యాగమే కాదు, ఓ విలక్షణ వ్యక్తిత్వం, ఆశావహ దృక్కోణం. అమ్మ ఓ అనంత విశ్వవిద్యాలయం, ఓ తడారని ప్రేమామృతం. మనం ఏడుస్తున్నపుడు ప్రసవ వేదన మరిచి అమ్మ సంతోషపడే క్షణాలు మనం పుట్టిన తొలి గడియలు మాత్రమే. అమ్మ కడుపు చల్లగా, అమ్మ మనసు నిండుగా, అమ్మ ఒడి మెత్తగా, అమ్మ ప్రేమ స్వచ్ఛంగా ఉంటుందని మనందరికీ తెలుసు. కాలం మారుతోంది. తరాలు మారుతున్నాయి. విలువలు కొత్త రూపం దాల్చుతున్నాయి. ప్రేమకు నిర్వచనం మారుతున్నది. స్నేహ భావాలు బలహీన పడుతున్నాయి. అను బంధాలు పతనం అవుతున్నాయి. అన్నీ సంపద చుట్టు తిరుగుతున్నాయి. కాని అమ్మ ప్రేమ మాత్రం కాలకాలం సుస్థిరం, శాశ్వతం. నేటి వేగవంతమైన జీవన పోరాటంలో అమ్మతో నిత్యం గడపడం భారత కుటుంబాల్లో సహితం అసాధ్యంగా తోస్తున్నది. అమ్మను మది మందిరంలో ప్రతిష్టించుకొని, ఆమె దీవెనల మాటల మూటలను నెత్తిన పెట్టుకొని, అమ్మ ఆశయ సాధనకు కృషి చేద్దాం. అమ్మ ముఖంలో ఆనందాల సింగిడి వెలవడానికి నేడే కారణమవుదాం. అమ్మాడ నీ పాదాలకు వందనం.(10 మే “జాతీయ మాతృ దినోత్సవం” )

# జంగారెడ్డిగూడెంలో ఆపరేషన్ “వజ్రప్రహార్”



**జంగారెడ్డి గూడెం:**

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఏలూరును తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “ఆపరేషన్ వజ్రప్రహార్” కార్యక్రమాన్ని శనివారం తెల్లవారుజాము నుంచి జంగారెడ్డిగూడెంలో నిర్వహించారు. పట్టణంలోని రాముడు కుంట చెరువు పరిసర ప్రాంతాల్లో భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పోలీస్ శాఖకు చెందిన సుమారు 50 మంది సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఇంటిని, అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి నిల్వలు, అక్రమ రవాణా మరియు ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అనుమానితులపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాన్, ఎస్ఐ వీర ప్రసాద్, చింతలపూడి ఎస్ఐ సతీష్ కుమార్, తడికలపూడి ఎస్ఐ చిన్నారావు, ధర్మాజిగూడెం ఎస్ఐ వెంకన్నతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల అనంతరం అధికారులు స్థానిక ప్రజలతో సమావేశమై మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గంజాయి అమ్మకాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అధికారులు భరోసా ఇచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని, అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. “ఆపరేషన్ వజ్రప్రహార్” కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు.

# తక్షణమే రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయాలి :సిపిఎం నిరసన

**నెల్లూరు (సచివాలయం) :**



నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలతో కలిసి వెళ్లి సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్, రాయపుపాలెం, పల్లిపాలెం లో రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వాలని, ఎన్టీఆర్ నగర్ లో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. అనంతరం ప్రజాదర్బార్ లో ఉన్నటువంటి అధికారులకు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య మాట్లాడుతూ ఒ నెల్లూరు సిటీలోని 70 శాతానికి పైగా పేద మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలో పొజిషన్ సర్టిఫికెట్లు బీఫారం పట్టాలు ఉండటం, రిజిస్ట్రేషన్ సౌకర్యం వాటికి లేకపోవడం వల్ల ఆస్తి ఉన్న ప్రజల అక్కరకు ఆస్తి ఉపయోగపడకుండా ఉండే పరిస్థితి ఏర్పడినదని అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం నుండి రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయడం వల్ల ప్రజలకు పెద్ద ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మంత్రి నారాయణ తక్షణమే రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ రాయపుపాలెం పల్లెపాలెం తదితర ప్రాంతాలలో ఈ పరిస్థితి తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతాలన్నీ కూడా ప్రభుత్వం లేఅవుట్లు వేసి నిరుపేద మధ్యతరగతి ప్రజలకు ఇచ్చినవేనని తెలిపారు. ఎన్టీఆర్ నగర్ లో రేషన్ షాపు లేకపోవడం వల్ల ప్రజలు సరుకులు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. రాయపుపాలెం పల్లెపాలెం తదితర ప్రాంతాలలో ఈ పరిస్థితి తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతాలన్నీ కూడా ప్రభుత్వం లేఅవుట్లు వేసి నిరుపేద మధ్యతరగతి ప్రజలకు ఇచ్చినవేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సౌకర్యం వాటికి లేకపోవడం వల్ల ఆస్తి ఉన్న ప్రజల అక్కరకు ఆస్తి ఉపయోగపడకుండా ఉండే పరిస్థితి ఏర్పడినదని అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం నుండి రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయడం వల్ల ప్రజలకు పెద్ద ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మంత్రి నారాయణ ధర్నా అనంతరం ప్రజలతో కలిసి ప్రజాదర్బార్ లోనున్న నగరపాలక సంస్థ అధికారులకు అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి జి మురళి, సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, ఐద్వా జిల్లా అధ్యక్షులు శివ కుమారి, స్థానిక నాయకులు పసుపులేటి.మల్లికార్జున, టి.నారాయణ, బి.వెంకటేశ్వర్లురెడ్డి, కర్తం.బాబు, కత్తి.చిన్న, పి.సురేష్, నాగరాజు, యమ్.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసులు, పి.సుందర ప్రవీణ్, రవీంద్ర, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాస్పత్రిలో వైద్య సేవలు కరువు

**ఆత్మకూరు (అనంతపురం) :**

ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు అధ్వానంగా నానాటికి తయారౌతోంది. ఇక్కడ పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆశించే వారికి నిరాశే ఎదురవుతున్నది. ఓ వైపు సరైన సౌకర్యాలు లేకపోవడం.. మరోవైపు సమయానికి వైద్యమందించే వైద్యులు లేక రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం రూరల్ హెల్త్ సెంటర్ కింద ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న ఇద్దరు డాక్టర్లలో ఒకరు ఫీల్డ్ వర్క్ అని, మరొక డాక్టర్ సమావేశాలకు పరిమితమవుతున్నారు.ప్రధానంగా మెడికల్ కళాశాల ఆధీనంలోని ప్రభుత్వ మండల దవాఖానతోపాటు మాతాశిశు, ఏరి యా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న అధికారులు, వైద్యులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ లున్నాయి. జిల్లా వైద్య కళాశాల ఆధీనంలో పనిచేస్తున్న ప్రభుత్వ రూరల్ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ప్రాక్టీస్‌కే పరిమితం అవుతుండడంతో తీవ్ర విమర్శలున్నాయి.



జిల్లా, ఏరియా దవాఖానలు, సూపరింటెండెంట్లు, వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ప్రాక్టీస్‌కే పరిమితం అవుతుండడంతో తీవ్ర విమర్శలున్నాయి. మాతాశిశు సంరక్షణాస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యుల్లో మెజార్టీ డాక్టర్లు సొంత క్లినిక్‌లను నడిపిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారు. ప్రభుత్వ దవాఖానలకు వచ్చే పేదలకు మాత్రం మెరుగైన వైద్యం అందడం లేదు. డాక్టర్లు సమయానికి రాకపోవడంతో వైద్యులకోసం నిరీక్షించి ..నిరీక్షించి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారు. వంద పడకుల గది ఆసుపత్రి అనీ, కేవలం 10 పడకలకే పరిమితం చేశారని మనలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాల బారిన పడుతున్నా.. ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే వైద్యుల తీరు మాత్రం మారడం లేదు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల కొరత కూడా రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సమయానికి రాని వైద్యులు. వైద్యులు సమయానికి రాకపోవడంతో రోగు లు ఇబ్బంది పడుతున్నారు. పేరుకే జిల్లా ఆస్పత్రి తప్పా సేవల్లో మాత్రం అథమంగా మారింది. ఇక్కడ ఇద్దరు వైద్యులతోపాటు నర్సు లూ సరిపడా ఉన్నా ఒక వైద్యుడు కూడా 24 గంటలపాటు విధులు నిర్వహిస్తున్న పాపానపోలేదు. దీంతో వైద్యులు సమయానికి రాకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. 24 గంటలపాటు వైద్యం అందించాల్సిన ఆసుపత్రిలో మధ్యాహ్నం వరకే వైద్యులుండడం, తర్వాత వచ్చే వారికి నర్సులే చికిత్స చేస్తున్నారని పలువురు రోగు లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వస్పత్రిలో అధ్వానంగా పారిశుధ్య వ్యవస్థతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ పైప్‌లైన్ల లీకేజీతో పరిసరాల్లో మురుగు పరుగులు తీస్తుం డడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.

# ఉచితంగా తాగునీరు అందించడమే మా లక్ష్యం

గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న





నందవరం పల్లె వెలుగు మే 10

నందవరం మండలం లో కనకవీడు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు కనకవీడు గ్రామ నికి. ఉచిత మంచి నీటి సర్ఫర ట్యాంకరను ఏర్పాటు చేసి కనకవీడు ప్రజలకు త్రాగడానికి ఇబ్బంది ఉన్నదాని తెలుసుకొని ట్యాంకర్ ను ఏర్పాటు చేశారు. నీటిని అందించడం అంటే ఒక బీవీ కుటుంబానికి చెందినది. ఇప్పుడు గాని గతంలో గాని కనకవీడు లో అభివృద్ధి గాని రోడ్లు గాని మరియు. ఆర్ అండ్ బీ రోడ్ లు గాని లైటింగ్ వ్యవస్థ గాని. అదే విదంగా కనకవీడు చెరువు నీటిని విడుదల చేయించాలన ఒక బీవీ కుటుంబం నికి. చెందుతుంది. అని టీడీపీ అధ్యక్షులు డబ్బా ఈరన్న చెప్పారు ఈ కార్యక్రమంలో టిడిపి టిడిపి నాయకులు మోజేష్ ఈరన్న స్వామి డీలర్ దుబ్బన్న, డీలర్ మునిస్వామి, ఈరన్న, ప్రజలకు నీళ్ల అందించారు.

# రైలు పట్టాలపై మహిళ మృతదేహం



మహానంది, పల్లె వెలుగు

రైల్వే పట్టాలపై మహిళ మృతదేహం లభ్యమైన ఘటన మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలోచోటుచేసుకుంది. ఆదివారం ఉదయం రైల్వే పట్టాలపై మహిళా మృతదేహాన్ని స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు.గోపవరం గ్రామానికి చెందిన పిన్నాపురం నాగలక్ష్మమ్మ (65) అనే వృద్ధురాలు రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. అనారోగ్య కారణాలవల్ల గుర్తుతెలియని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా ప్రాథమిక సమాచారంలో తెలిందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ హరికృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకొని విచారణ చేపట్టామన్నారు.

# ఖతార్ తీరంలో సరుకు రవాణా నౌకపై దాడి

దుబాయ్ : పల్లె వెలుగు

ఖతార్ తీరంలో ఆదివారం గుర్తు తెలియని క్షిపణి దాడి కారణంగా సరుకు రవాణా నౌకలో మంటలు చెలరేగినట్లు బ్రిటీష్ సైన్యం తెలిపింది. పెద్ద మొత్తంలో కంటైనర్లను తరలిస్తున్న నౌకపై గుర్తు తెలియని డ్రోన్ లేదా క్షిపణి దాడి జరిగిందని, దీంతో నౌకలో మంటలు చెలరేగాయని యునైటెడ్ కింగ్ డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ (యుకెఎంటిఒ)వెల్లడించింది. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే మంటలను ఆర్పివేసిందని యుకెఎంటిఒ పేర్కొంది. ఖతార్ రాజధాని దోహాకు ఈశాన్యంగా 23 నాటికల్ మైళ్ల (43కిలోమీటర్ల)దూరంలో ఈ దాడి జరిగిందని తెలిపింది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపింది. నౌక గురించిన పూర్తి సమాచారం తెలియలేదని పేర్కొంది.

# ఐదు రాష్ట్రాలు -ఒకే హెచ్చరిక

పల్లె వెలుగు మే 10



అయిదు రాష్ట్రాల శాసనసభల ఎన్నికల ఫలితాలు ఊహించినట్టే ముగిశాయి. భారతదేశ భిన్నత్వానికి అద్దం పడుతూనే కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వ దుస్తంత్రాలకూ విస్తరిస్తున్న బీజేపీ-ఆరెస్సెస్ అప్రజాస్వామిక వ్యూహాలనూ ప్రజలకు తెలియజెప్పాయి. తమిళనాడు ఎన్నికల ఫలితాలు తదనంతర నాటకీయ పరిణామాలపై దృష్టి కేంద్రీకృతమవడం సహజమే. అయినా కేరళలో యూడిఎఫ్ గెలుపు, పశ్చిమ బెంగాల్‌లో మొదటిసారి బీజేపీ పగ్గాలు చేపట్టడం ఆధారంగా కమ్యూనిస్టు వ్యతిరేకతను పెంచేందుకు కొన్ని శక్తులు ప్రత్యేకంగా దృష్టిపెట్టాయి. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు కూడా తమ తమ కోణాల నుంచి పలురకాలుగా స్పందిస్తున్నాయి. రాజకీయాలు అలా వుంచితే రాజ్యాంగ పరంగానూ సర్ తతంగం పర్యవసానాలు, పోలింగ్ కౌంటింగ్ వివాదాలు కూడా నాటకీయతకు దారితీశాయి. జయాపజయాలు అలా ఉంచితే వివిధ ప్రాంతీయ పార్టీలు ఏ దిశతీసుకోవాలో మల్లగుల్లాలు పడుతున్న తీరునూ వెల్లడించాయి. ఇది ఇటీవలి కాలంలో బహుశా ఏ ఎన్నికల తర్వాత లేని సన్నివేశంగా చెప్పక తప్పదు. 2024లో మోడీహవా దెబ్బతిని, బీజేపీ స్వంతంగా మెజార్టీ కోల్పోయిన నేపథ్యంలోనే ఈ ఫలితాలను చూడవలసి వుంటుంది. ఆ తర్వాత జరిగిన బీహార్, హర్యానా, మహారాష్ట్రలతో సహా వివిధ ఎన్నికలలో బీజేపీ విజయం సాధించింది. ఒక విధంగా మోడీ జోరు అప్రతిహతంగా సాగుతున్నదనే భావన కొనసాగించేందుకు పెద్దఎత్తునే ప్రయత్నం జరిగింది. కానీ వాస్తవ తీర్పులూ, జాతీయ అంతర్జాతీయ పరిణామాలు, ఆర్థిక సవాళ్లు దీనికి మరోవైపు ఏమిటో చూపిస్తూనే వస్తున్నాయి. కనుకనే నేరుగా ఎన్నికల ప్రక్రియను తారుమారు చేసే ఎత్తుగడలకు కేంద్రం పాల్పడింది. బీహార్‌లో మొదలైన 'సర్' ప్రక్రియ బెంగాల్ తమిళనాడులలో పరాకాష్టకు చేరింది. అస్సాంలో మరో విధంగా మతపరమైన విభజనకు విషబీజాలు నాటింది. ఫలితాలు అందుకు తగినట్టే వున్నాయన్నది నిపుణులు పరిశీలకులు చెబుతున్న మాట. అనేక దేశాలతో పాటు మన దేశంలోనూ మితవాద మతవాద రాజకీయ భావజాలం పెరుగుదలను ఈ ఫలితాలు వెల్లడిచేశాయి. వాటిపై ప్రజల ప్రతిస్పందన వున్న మేరకు కూడా వ్యక్తం కాకుండా రాజ్యాంగ యంత్రాన్ని ఆర్థిక రాజకీయ ఆధిపత్యాలను వ్యూహాత్మకంగా దుర్వినియోగం చేసిన తీరు,వాటిపై న్యాయవ్యవస్థ సకాలంలో నివారించకపోవడం కూడా ఈ ఫలితాల వెనక ఉంది. కేరళంతో ఖతమా? అన్ని చోట్ల దెబ్బతింటున్న కాంగ్రెస్ పార్టీ కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని ఓడించడమే ఏకైక లక్ష్యంగా అన్ని రకాల ఎత్తుగడలకు పాల్పడింది, బీజేపీ కూడా ఇతరులను కలుపుకొని తన వంతు పాచికలు వేసింది. మతసమస్యలతో సహా రగిలించే ప్రయత్నాలు చేసింది. ఇన్నిటి మధ్యనా సీపీఐ(ఎం)-ఎల్‌డిఎఫ్ ఇటీవలి స్థానిక ఎన్నికలతో పోలిస్తే కాస్త గట్టి పోటీనే ఇచ్చింది. నిజానికి రెండవ సారి మళ్లీ వచ్చినప్పుడే ఎల్‌డిఎఫ్ రికార్డు సృష్టించింది గనక మూడో సారి రావడం తేలిగ్గా జరగదని కేరళ చరిత్ర చెబుతూనే వుంది. అయినా మంత్రుల ఓటమి, ఊహించిన దానికన్నా తేడా ఎక్కువగా ఉండటం ప్రత్యేకంగా పరిశీలించుకోవలసినవి. గతంలో బెంగాల్‌లో చేసినట్టే కేరళలో కూడా విజయాలు విజయన్ ప్రత్యేకతగా ప్రచారం చేసిన మీడియా ఇప్పుడు ఓటమిని కూడా ఆయనకే అంటకట్టడం విధానపరమైన అంశాలను పక్కదోవ పట్టించే ప్రయత్నం మాత్రమే. కోవిడ్‌తో సహా అన్ని విషయాల్లోనూ ఆ ప్రభుత్వ సానుకూల విజయాలను ఎవరూ కాదనలేదు. అదే రీతిలో లోపాలేమిటో కూడా తప్పక చర్చ జరుగుతుంది. కాకపోతే ఫలితాలకు ముందు నుంచి కేరళలో కమ్యూనిస్టులు ఓడిపోతే వామపక్షాలకు చోటే ఉండదన్నట్టు ప్రచారం చేస్తూ వచ్చారు. నిజానికి మూడు రాష్ట్రాలలో పదికోట్లమందిని వామపక్షాలు పాలించిన రోజున ఘనంగా చెప్పిందేమీ లేదు. అప్పుడు కూడా ఇలాగే కేరళ, బెంగాల్‌కు పరిమితమని చప్పరించేవారు. వాస్తవం ఏమంటే ఎన్నికల రంగంలో ఎవరూ శాశ్వతంగా గెలవరు. కేరళలో గతంలోనూ చాలా గెలుపోటములు ఉన్నాయి. అంతేగాని ఖతం వంటివేమీ జరగలేదు.ఆ మాటకొస్తే మొదటి ఇఎంఎస్ ప్రభుత్వాన్నే నిరంకుశంగా తొలగించినా ఇప్పటికీ బలమైన కమ్యూనిస్టు ఉద్యమం, సీపీఐ(ఎం) కీలక స్థానం చెక్కుచెదరలేదని గుర్తుంచుకోవాలి.ఇప్పుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రిని ఎంచుకోవడానికి పడుతున్న కుస్తీలు పడుతున్న తీరు ఇందుకు పూర్తి భిన్నం. బెంగాల్ దంగల్ బెంగాల్‌లో ప్రభుత్వం ఏర్పడటం తమ అతి పెద్ద విజయంగా బీజేపీ చెప్పుకుంటుందంటే కమ్యూనిస్టులపై దాని కరుడుగట్టిన వ్యతిరేకత ద్వేషం కళ్లకు కడతాయి. దాదాపు కోటి ముప్పై లక్షల ఓట్లు నిర్దేశిత సీట్లలో తొలగించి కేంద్ర సంస్థలను మోహరించి, ఈసిని కూడా దించి సాధించిన ఈ విజయం గర్వకారణమేమీ కాదు. అరాచక అవినీతి పాలనతో మాఫియా రాజ్యం సాగించిన మమతా బెనర్జీ ఇందుకు బాధ్యత వహించవలసి ఉంటుంది. సీపీఐ(ఎం)ను అక్కడ దెబ్బతీయడానికి కాంగ్రెస్, బీజేపీ రెండూ మమతనుంచి మావోయిస్టుల వరకూ అందరినీ వినియోగించాయని మర్చిపోరాదు. దాన్ని వెంటనే పున:ప్రతిష్టించడం సీపీఐ(ఎం) కార్యకర్తల మనోనిబ్బరాన్ని వెల్లడిస్తుంది. ఇప్పుడు సీఎం సువేందు అధికారి కూడా మమత కుదురునుంచి వచ్చిన మాజీ కుడిభుజమేనన్నది వాస్తవం. శారదా చిట్ కుంభకోణంలో భాగస్వామి కూడా. బీజేపీ నాయకత్వంలో కీలక నేతలు చాలామంది గతంలో టీఎంసీలో ఉన్నవారే. మూడున్నర దశాబ్దాల అప్రతిహత పాలనలో ప్రజానుకూల పాలనతో పాటు పొరబాట్లు కూడా ఉండటం సహజమే. వాటిని సీపీఐ(ఎం) ఏనాడు నిరాకరించలేదు. అయితే ఆ ప్రభుత్వాన్ని వామపక్షాలను దెబ్బతీసేందుకు అభివృద్ధి నిరోధకుల కుట్రలు అనేకం జరిగాయన్నది కూడా గుర్తుంచుకోవాలి. బెంగాల్‌లో కూడా కాంగ్రెస్ బీజేపీని నిరోధించేందుకు విస్తృత ఐక్యత అవసరాన్ని గుర్తించకుండా ఓట్ల చీలికకు కారణమైంది. ఇప్పుడు చూస్తే సర్ జరిగిన 105 స్తానాల్లో బీజేపీనే గెలిచింది. ఇందులో 88 ఏనాడూ ఆ పార్టీ గెలిచి ఎరగనివే. ఇక మరో 80 పైగా స్థానాల్లో ఓట్ల చీలికే ఇందుకు దోహదం చేసింది. అంటే గెలిచిన వారికంటే మూడో స్థానంలో వారి ఓట్లే ఎక్కువ. వామపక్ష ఫ్రంట్ ఒంటరిగా పోటీ చేసినా గతసారి వచ్చిన ఓట్లే ఇంచుమించుగా రావడం గమనించదగింది. ఈ కాలంలో దాదాపు ఎనిమిది వందల మంది కార్యకర్తలు దారుణహత్యకు గురైనా ధైర్యంగా నిలబడటం గొప్ప విషయం. ఫలితాల తర్వాత మమత నాటకాలు షరామామూలుగా సాగినా సీనియర్ నాయకులు మాత్రం బీజేపీ విజయంలోని విపత్తును ఎదుర్కొవాలని ధృడంగా పిలుపునిస్తున్నారు. గతంలో త్రిపురలో వలెనే ఇప్పుడు బెంగాల్‌లోనూ వచ్చిన రోజునే లెనిన్ విగ్రహాన్ని కూల్చడం వారి నిజస్వరూపం చెబుతుంది. కమ్యూనిస్టులు ఖతం కారని చాటుతుంది. తమిళనాడు తకరారు. తమిళనాడులో నటుడు విజయ్ టివికె 107 స్థానాలతో పెద్దపార్టీగా రావడం ఊహించనిదే. ముఖ్యమంత్రి స్టాలిన్ సహా ఓడిపోవడం చూస్తే ప్రభుత్వ వ్యతిరేకత బాగానే ఉందని తెలుస్తోంది. అన్నా డిఎంకె అసలే మద్దతు లేదు. అయితే ఈ పరిస్థితులలో జోసెప్ విజయ్ని తమిళ ఓటర్లు ఎన్నుకోవడంలో మతతత్వ రాజకీయాలకు పరోక్ష సమాధానం కనిపిస్తుంది. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వంటివారితో సహా సనాతనం అని ఊగిపోయిన వేళ ఆ చర్చ మొదలైన తమిళనాట బీజేపీ కూటమి మూడో స్థానానికి నెట్టబడటం దక్షిణాది రాజకీయాల ప్రత్యేకత చెబుతుంది. ఇక్కడ కూడా సర్ ప్రభావం పనిచేసిందని చెప్పకతప్పదు. దాంతోపాటు డిఎంకె, కాంగ్రెస్ అనైక్యతతో కమ్యూనిస్టులు సీట్లు తగ్గించుకుని మరీ నిలబడటం గమనించదగింది. ఓట్ల లెక్కింపునకు ముందే విజయ్‌కి హోంమంత్రి అమిత్‌షా ఫోన్ చేసినా ఆయన వారితో కలవడానికి నిరాకరించారు. వెంటనే ఆహ్వానించి అవకాశమివ్వకుండా నడిపించిన కపటనాటకాలకు ఇదే కారణమైందనుకోవాలి. ఓటమి తర్వాత కూడా కాంగ్రెస్ వెంటనే టివికెకు మద్దతు తెలపగా వామపక్షాలు సమయం తీసుకుని ఐక్యత కాపాడుతూనే బయటనుంచి బలపరుస్తామని ప్రకటించాయి. అయినా డిఎంకె కాంగ్రెస్ ద్రోహం చేసిందంటూ లోక్‌సభలో కూడా సీట్లు మార్చుకోవాలని నిర్ణయించింది. రెండు డిఎంకెలు దగ్గర కావాలని చూడటం కూడా ప్రాంతీయ పార్టీల స్థానిక అధికార దృష్టినే వెల్లడిస్తుంది. మొత్తం పైన దక్షిణాదిన బీజేపీ నేరుగా పాలించే రాష్ట్రం లేకుండా పోవడం కీలకాంశం. ఏపీలో కూటమి పేరిట చంద్రబాబు నాయుడు వారికి అవకాశం కల్పించి ఉండకపోతే ఏపీలోనూ చోటుండేడి కాదేమో. మరోవంక ఈ ఫలితాల వెనువెంటనే మోడీ హైదరాబాద్ రావడం తెలంగాణ టార్గెట్‌గా ప్రకటించడం కూడా వ్యూహాత్మకమే. అనైక్యతతో కమ్యూనిస్టులు సీట్లు తగ్గించుకుని మరీ నిలబడటం గమనించదగింది. ఓట్ల లెక్కింపునకు ముందే విజయ్‌కి హోంమంత్రి అమిత్‌షా ఫోన్ చేసినా ఆయన వారితో కలవడానికి నిరాకరించారు. వెంటనే ఆహ్వానించి అవకాశమివ్వకుండా నడిపించిన కపటనాటకాలకు ఇదే కారణమైందనుకోవాలి. ఓటమి తర్వాత కూడా కాంగ్రెస్ వెంటనే టివికెకు మద్దతు తెలపగా వామపక్షాలు సమయం తీసుకుని ఐక్యత కాపాడుతూనే బయటనుంచి బలపరుస్తామని ప్రకటించాయి. అయినా డిఎంకె కాంగ్రెస్ ద్రోహం చేసిందంటూ లోక్‌సభలో కూడా సీట్లు మార్చుకోవాలని నిర్ణయించింది. రెండు డిఎంకెలు దగ్గర కావాలని చూడటం కూడా ప్రాంతీయ పార్టీల స్థానిక అధికార దృష్టినే వెల్లడిస్తుంది. మొత్తం పైన దక్షిణాదిన బీజేపీ నేరుగా పాలించే రాష్ట్రం లేకుండా పోవడం కీలకాంశం. ఏపీలో కూటమి పేరిట చంద్రబాబు నాయుడు వారికి అవకాశం కల్పించి ఉండకపోతే ఏపీలోనూ చోటుండేడి కాదేమో. మరోవంక ఈ ఫలితాల వెనువెంటనే మోడీ హైదరాబాద్ రావడం తెలంగాణ టార్గెట్‌గా ప్రకటించడం కూడా వ్యూహాత్మకమే.తమలో తాము పోట్లాడుకోవడంలో మునిగితేలుతున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు ఈ ప్రమాదాన్ని గుర్తిస్తాయా అనేది ప్రశ్న. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో చేసిన ప్రసంగాలూ తర్వాతి వ్యాఖ్యలు ఆ స్ఫూర్తికి అనుగుణంగా లేకపోవడం ఆందోళనకరమే. కేరళతో ఖతమైపోయారన్న కమ్యూనిస్టులే తమిళనాడులో కీలకపాత్రధారులు కావడం యాదృచ్ఛికం కాదు. అస్సాం మళ్లీ కైవసం పై రాష్ట్రాలతో పోలిస్తే అస్సాం ఎన్నికల ఫలితాలపై చాలా తక్కువ చర్చ జరుగుతున్నది. హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని బీజేపీ కూటమి మళ్లీ అధికారంలోకి రావడం అందుకు కారణం కావచ్చు. వాస్తవానికి ఈ కీలక ఈశాన్య రాష్ట్రంలో సవాళ్లు సమస్యలు ఇతర చోట్ల కన్నా తీవ్రంగా వున్నాయి. పేదరికం, నిరుద్యోగం,శాంతి భద్రతల వైఫల్యం తో పాటు బీజేపీ నేతల అవినీతి చెలరేగిపోయింది. స్వయంగా ముఖ్యమంత్రి కుటుంబం పైనే బహిరంగ ఆరోపణలు నడిచాయి. కాంగ్రెస్ నుంచి బీజేపీ లోకి దూకిన హిమంత సంఘపరివార్ను మించిన మతవిద్వేషం చిమ్మారు. అయినా ఎన్నికల సంఘం కిమ్మనలేదు.పైగా పోలింగ్కు బాగా ముందే లక్షల సంఖ్యలో మైనారిటీ ఓట్లు తొలగించింది. తక్కిన చోట్ల ఎస్ఐఆర్ ప్రయోగించి ఇక్కడ ఎస్ఆర్తో సరిపెట్టింది. కానీ దానిచాటున బీజేపీ అభీష్టానుసారం ఆయా చోట్లనే సామూహిక తొలగింపులకు పాల్పడింది. బంగ్లాదేశ్ కల్లోలం ఆధారం చేసుకుని బెంగాలీ ముస్లింలను విదేశీ చొరబాటుదార్ల ముద్రతో బెదిరించి వేదించింది. మరో వైపు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ దీటుగా ఎదుర్కోలేక చతికిలపడింది. మాజీ సీఎం గోగోయ్ కుటుంబం చుట్టూ తిరుగుతూ కార్యకర్తలను దూరం చేసుకుంది.లౌకిక ఎజెండాతో స్పష్టంగా ముందుకొచ్చి అందరినీ కలుపుకుపోవడానికి బదులు ఏకపక్ష ధోరణితో ఉన్న సీట్లు కూడా కోల్పోయింది. ఓట్ల చీలికలతో వామపక్షాలు కూడా ఉన్న బలం కోల్పోయి ప్రాతినిధ్యం కరువైంది. సున్నితమైన సరిహద్దు రాష్ట్రంలో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరం. అస్సాం ప్రభుత్వం విదేశీయులంటూ పౌరులను తమ దేశంలోకి తరలించబోదని ఆశిస్తున్నామని బంగ్లాదేశ్ ప్రతినిధి చెప్పడం గతంలో ఎప్పుడూ చూడనిది.ఈ ప్రచారాలు ఓటర్లను కూడ చీల్చి ఫలితాలను ప్రభావితం చేశాయి. పోలింగ్ సమయంలోనూ ఎన్నికల సంఘం పూర్తి పక్షపాతం వహించింది.ఇప్పుడు ఇతర ఈశాన్య రాష్ట్రాలలోనూ ఇదే తీవ్రంగా అమలు చేయాలని బీజేపీ భావిస్తోంది. ఆ విధంగా అస్సాం నమూనా చాలా ప్రమాదకర సంకేతాలిస్తున్నది.జాతి మత వివాదాలు,అంతరాష్ట్ర అంతర్జాతీయ కోణాలు కలిగిన అస్సాం పరిణామాలను జాతీయ మీడియా ఉపేక్షించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పరిపాలన బాగుంటే ప్రజలు మళ్లీ ఎన్నుకుంటారని కితాబిచ్చేవారు ఈ వాస్తవాలు చూడవలసి వుంటుంది. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి లో ముఖ్యమంత్రి రంగస్వామి తిరిగి రావడం ఊహించినదే.ఆయన కూడా తన పదవి కోసం బీజేపీని పిలిచి పీటవేశారు. తమిళ నాడులో చెల్లని ఆ పార్టీకి పక్కనే ఒక ఆశ్రయం అందిస్తున్నారు. ఎన్నికలలో విజయం లభిస్తే గొప్ప ఓడిపోతే తక్కువ అనే భావన సరైంది కాదు. విధానపరంగా సరైన ప్రజాస్వామ్య దిశలో ఉండటం ముఖ్యం. ఏ పార్టీ ఎల్లప్పుడూ అధికారంలో వుండదు. హఠాత్తుగా వచ్చి గెలిచినా తర్వాత ప్రజలకు మేలు చేస్తేనే సార్థకత. ఎన్నికల పోరాటం దీర్ఘకాల ప్రజారాజకీయాలలో ఒక భాగమే. ఇప్పుడు ధనబలం కులమత ప్రాబల్యం, మీడియా మాయాజాలం సర్ వంటి రాజ్యాంగ కుట్రలూ వాటిని మరింత జటిలం చేశాయని తాజాఫలితాలు మరోసారి నిరూపించాయి. వాటిని సమగ్రంగా విశ్లేషించుకుని పాఠాలు తీసుకుని భవిష్యత్ కు సాగడమే జరగవలసింది.

# పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తాం :25వ రోజుకు 98 జీవో బాధితుల దీక్ష

**నంది కొట్కూరు ( నంద్యాల ) :**

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం కోల్పోయిన బాధితులకు న్యాయం చేయకపోతే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలను బహిష్కరిస్తామని నీటి ముంపు బాధితుడు జయన్న హెచ్చరించారు. ఆదివారం 98 జీవో బాధితులు నందికొట్కూరు లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఽ ప్రాజెక్టు నిర్మాణం వల్ల సుమారు 38 గ్రామాలు నీటిముంపుకు గురయ్యాయని తెలిపారు. నీటి ముంపు బాధితులకు జీవో 98 ఇచ్చారు కానీ ఇంతవరకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొంతెమ్మ కోరికలను అడగడం లేదని జీవోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాయలసీమ నుండి ఎందరో ముఖ్యమంత్రిగా ఇది అప్పటికి రాయలసీమకు హామీలు ఇచ్చి అమలు చేయకుండా కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రం మొత్తానికి సాగునీరు, విద్యుత్ వెలుగులు శ్రీశైలం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన రైతులను పలకరించడానికి కూడా పాలకులకు మనసు రావడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలకులు మానవతా దృక్పథంతో బాధితులకు ఇచ్చిన



హామీలను నెరవేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేసేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మురళి, జమ్మన్న, నాగేంద్రుడు, కురుమన్న, చాంద్ బాషా, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత ఐదుగురు అరెస్ట్

**ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటాం. శ్రీశైలం సి ఐ గంగనాథ్ బాబు**

**శ్రీశైలం ప్రాజెక్టు (నంద్యాల) : పల్లె వెలుగు మే 10**

శ్రీశైలంలో ఐదుగురు మహిళల వద్ద భారీగా మద్యం పట్టుబడింది. మద్య సీసాలను పోలీసులు సీజ్ చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం సిఐ గంగనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది కలిసి శ్రీశైలం పరిసర ప్రాంతాలైన రామయ్య టర్నింగ్, టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్లో ఐదుగురు మహిళల ముద్దాయిల వద్ద ఉన్న 24 లీటర్ల సారాయి, 314 డీపీఎల్ 180 ఎం.ఎల్ బాటిల్స్ ను సీజ్ చేసి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. వారిని ఆత్మకూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం సీఐ గంగనాద బాబు మాట్లాడుతూ ఽ. శ్రీశైలం పవిత్ర క్షేత్రంలో దేవాదాయ చట్టానికి విరుద్ధంగా అమ్మడం నిషేధం అన్నారు. శ్రీశైలంలో మాంసము, బీడీ, సిగరెట్లు అమ్మిన ఎంతటి వారిపైనా అయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుణ్యక్షేత్రంలో ఇలాంటి నిషిద్ధ మైన వాటిపై చాలా కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడి యాక్ట్ పెట్టి జైలుకు



పంపిస్తామన్నారు. పట్టుబడినవారు ఆత్మకూరు నుండి మద్యం తెచ్చుకొని శ్రీశైలంలో అమ్ముతున్నట్టు తెలిపారు. ఆత్మకూరు నుండి (4) ఆదిలక్ష్మి, అశ్విని, హేమలత, మంగమ్మ, సుశీలమ్మ దోర్నాల నుండి ఒక మహిళ ఉన్నారని తెలిపారు.

# యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మకు నాడా నోటీసులు

**క్రీడలు :**




భారత క్రికెటర్లు యశస్వీ జైస్వాల్, షఫాలీ వర్మలకు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. గత ఏడాది నిర్వహించాల్సిన నిర్ణీత డోప్ పరీక్షలకు ఈ ఇద్దరు హాజరుకాకపోవడంతో నాడా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. నాడా రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్ లో భాగంగా ఉన్న యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు డోప్ పరీక్షలకు అందుబాటులో లేకపోవడంతో పాటు, గైర్హాజరుకు గల కారణాలను కూడా తెలియజేయలేదని సమాచారం. ఈ నేపథ్యంలో వారికి వివరణ ఇచ్చుకునేందుకు అవకాశం కల్పిస్తూ నోటీసులు పంపినట్లు వెల్లడైంది. ఇక ఈ నోటీసుల విషయాన్ని నాడా ఇప్పటికే బీసీసీఐ, ఐసీసీకి కూడా తెలియజేసినట్లు సమాచారం. గతేడాది డిసెంబర్ 17న యశస్వి జైస్వాల్‌కు, నవంబర్ 7న షఫాలీ వర్మకు డోప్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఆ సమయంలో వీరిద్దరూ పరీక్షలకు అందుబాటులో లేరని నాడా పేర్కొంది. దీంతో ఫిబ్రవరి నెలలో వారి నుంచి వివరణ కోరింది. కానీ ఎలాంటి స్పందన రాకపోవడంతో తాజాగా అధికారిక నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఒక్కసారి డోప్ టెస్టుకు హాజరుకాకపోవడం మాత్రమే డోపింగ్ నిబంధనల ఉల్లంఘనగా దీంతో ఫిబ్రవరి నెలలో వారి నుంచి వివరణ కోరింది. కానీ ఎలాంటి స్పందన రాకపోవడంతో తాజాగా అధికారిక పరిగణించబడదు. అయితే ఆ సమయంలో వీరిద్దరూ పరీక్షలకు అందుబాటులో లేరని నాడా పేర్కొంది. దీంతో ఫిబ్రవరి నెలలో వారి నుంచి వివరణ కోరింది. కానీ ఎలాంటి స్పందన రాకపోవడంతో తాజాగా అధికారిక నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఒక్కసారి డోప్ టెస్టుకు హాజరుకాకపోవడం మాత్రమే డోపింగ్ నిబంధనల ఉల్లంఘనగా కానీ 12 నెలల వ్యవధిలో మూడుసార్లు డోప్ పరీక్షలకు గైర్హాజరైతే రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొనే అవకాశముందని నిబంధనలు చెబుతున్నాయి. ప్రస్తుతం యశస్వి జైస్వాల్ ఐపీఎల్ 2026లో బిజీగా ఉండగా, షఫాలీ వర్మ జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న టీ 20 ప్రపంచకప్‌కు సన్నద్ధమవుతున్నారు.

# ఈ సినిమాలో పాత రాజేంద్రప్రసాద్‌ను చూస్తారు



రాజేంద్రప్రసాద్ నటించిన 'పాంచాలి పంచభర్తృక ' చిత్రం నుండి ఇటీవల 'సెనోరిటా రాసిస్తా నా ఆస్తి నీ పేరిట' అనే రెట్రో స్టైల్ లో ఉన్న పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమా యూనిట్ సినిమా విశేషాలని పంచుకున్నారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఈ మధ్య కాలం లో నాకు ఇలాంటి పాత్ర రావడం చాలా అరుదు. ఈ సినిమాలో పాట, ఫైట్ లతో మళ్ళీ మీ అప్పటి రాజేంద్రప్రసాద్ ని చూస్తారు' అన్నారు. దర్శకుడు సప్తశిఖర మాట్లాడుతూ..'బాబీ అందించిన బలమైన కథ చెప్పడానికి కామెడీ ని ఎంచుకున్నాను , రెండు గంటలు ప్రేక్షకులను నవ్వించడం పెద్ద టాస్క్. టీం వర్క్ తో అది సాధ్యం అయింది. ప్రేక్షకులకి నచ్చే మెచ్చే సినిమా ఇది' అన్నారు. ఈ సినిమాలో మొదటి సారి హీరో పాత్రలో కనిపించబోతున్న రాప్ సెన్సేషన్ రోల్ రైడా మాట్లాడుతూ 'సినిమా మొత్తం నవ్వుతూనే చూస్తారు. ప్రేక్షకుడికి మంచి ఫన్ ట్రీట్ ఈ సినిమా' అని తెలిపారు.'ఆరోగ్యవంతమైన కామెడీ తెలుగు ప్రేక్షకులు చూసి చాల రోజులైంది. రెండు గంటలు ప్రేక్షకులను నవ్వించడం పెద్ద టాస్క్. టీం వర్క్ తో అది సాధ్యం అయింది. ప్రేక్షకులకి నచ్చే మెచ్చే సినిమా ఇది' అన్నారు. ఈ సినిమాలో మొదటి సారి హీరో పాత్రలో కనిపించబోతున్న రాప్ సెన్సేషన్ రోల్ రైడా మాట్లాడుతూ 'సినిమా మొత్తం నవ్వుతూనే చూస్తారు. ప్రేక్షకుడికి మంచి ఫన్ ట్రీట్ ఈ సినిమా' అని తెలిపారు.'ఆరోగ్యవంతమైన కామెడీ తెలుగు ప్రేక్షకులు చూసి చాల రోజులైంది. రెండు గంటలు ప్రేక్షకులను నవ్వించడం పెద్ద టాస్క్. టీం వర్క్ తో అది సాధ్యం అయింది. ప్రేక్షకులకి నచ్చే మెచ్చే సినిమా ఇది' అన్నారు. ఈ సినిమాలో మొదటి సారి హీరో పాత్రలో కనిపించబోతున్న రాప్ సెన్సేషన్ రోల్ రైడా మాట్లాడుతూ 'సినిమా మొత్తం నవ్వుతూనే చూస్తారు. ప్రేక్షకుడికి మంచి ఫన్ ట్రీట్ ఈ సినిమా' అని తెలిపారు.'ఆరోగ్యవంతమైన కామెడీ తెలుగు ప్రేక్షకులు చూసి చాల రోజులైంది. ఇంత మంచి కామెడీ రైటింగ్ రాయడం ఒక ఎత్తు అయితే ఆ టైమింగ్ లో నటించడం మాకు సవాలే' అని మరో హీరోగా నటించిన జెమినీ సురేష్ అన్నారు. రాజ్ పవన్, వెంకట్ దుగ్గిరెడ్డి యూఎస్ఏ నిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రాన్ని గంగ సప్తశిఖర తెరకెక్కిస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గత 23 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక**



**నందవరం పల్లె వెలుగు మే 10**

నందవరం మండలంలో కేంద్రంలోని ముగతి గ్రామం లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో 2002-2003 సంవత్సరం 7 వ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు హెచ్ఎం శ్రీరాములు, సుధాకర్, చంద్రమ్మ, జానకి దేవి వారికీ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గత 23 సంవత్సరాల ముందు వారి పాఠశాల జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇన్నేళ్ల తరువాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు తో అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. 23 సంవత్సరాల తరువాత కూడా తమను గుర్తుపెట్టుకుని ఆహ్వానించి గౌరవించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మునిస్వామి గౌడ్, ఆలమ్మర్ది గౌడ్,రమేష్ గౌడ్, వై రాముడు, సూర్య, కీర్తి, సోమేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ శివాలయ ఆంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవం



**నందవరం పల్లె వెలుగు -మే 10**

నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీశ్రీశ్రీ శివాలయ ఆంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్ట, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నవగ్రహ, గడస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆహ్వాన పత్రికను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక కి, ఆమె భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ కి అలాగే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి కి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి కి హాలహర్వి గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పెద్ద నరసింహులు, పుండుకుర కాసీం, తిక్కయ్య, ఈరప్ప, నరసింహులు తదితరులు పాల్గొని మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు 11-05-2026 తేదీన సాయంత్రం 04:00 గంటలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక , బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్ట ప్రతుల్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ,ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి హాలహర్వి గ్రామానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించాలన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com